ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల
16
శనివారం 6 జనవరి 2018



హోరాహోరీగా వెటరన్స్ క్రీడలు



పరుగు పందెంలో క్రీడాకారులు

- ఆకట్టుకున్న వయోధిక క్రీడాకారులు
- ముగింపు వేడుకలకు హాజరైన విప్ ఓదెలు
- విజేతలకు బహుమతుల ప్రదానం

7

రంగవల్లుల వేడుకకు అంతా రెడీ



- నేడు 'ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి' ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీ
- మందమర్రి పట్టణంలోని కార్మెల్ హైస్కూల్‌లో ఏర్పాట్లు పూర్తి

రంగవల్లుల వేడుకకు వేళైంది. నేడు 'టాటా జెమినీ టీ' సౌజన్యంతో 'ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి' ఆధ్వర్యంలో మందమర్రిలో ముగ్గుల పోటీ జరగనుంది. ఈమేరకు పట్టణంలోని కార్మెల్ హైస్కూల్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ పోటీలకు టేస్ట్ పార్ట్‌నర్‌గా గోల్డ్‌డ్రాప్, ఫ్యాషన్ పార్ట్‌నర్‌గా డిక్సెల్, హెల్త్ పార్ట్‌నర్‌గా అమృత బిందు వ్యవహరిస్తున్నాయి. జిల్లాస్థాయిలో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను మంచిర్యాల పట్టణంలోని డాక్టర్ స్వరూప హాస్పిటల్, శ్రీకర్ మెడికల్ స్టోర్స్ అందజేయనున్నాయి. శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే పోటీలకు పేర్లు ఇవ్వని మహిళలు కూడా నేరుగా వచ్చి పాల్గొనే అవకాశముందని నిర్వాహకులు వెల్లడించారు. ◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల

3

మధ్యాహ్న భోజనంలో ఇక 'బిర్యానీ' ఘుమఘుమలు!



- ప్రతి శనివారం వడ్డించాలంటూ విద్యాశాఖ ఆదేశాలు
- ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు
- ఈ రేట్లతో సాధ్యం కాదంటున్న వంట ఏజెన్సీలు

మధ్యపేజీల్లో

కల్యాణపత్రం కావాలా..



కట్నం సమర్పించుకోండి!

- మంచిర్యాల రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మామూళ్ల దందా
- ఒక్కో వివాహ ధ్రువీకరణ పత్రానికి రూ.1500 డిమాండ్
- కన్సల్టెన్సీల సహాయంతో వసూళ్లు
- కలిసివచ్చిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు
- తప్పనిసరి పరిస్థితుల్లో ముట్టజెపుతున్న నిరుపేదలు

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు దరఖాస్తు చేసేందుకు వివాహ ధ్రువపత్రం తప్పనిసరికావడంతో ఇదే అదునుగా మంచిర్యాల రిజిస్ట్రేషన్ కార్యాలయంలో వసూళ్లపర్వానికి తెరలేచింది. ఒక్కో వివాహ ధ్రువీకరణ పత్రానికి రూ.1500 డిమాండ్ చేస్తుండడంతో నిరుపేద కుటుంబాల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. కార్యాలయ సిబ్బంది, తమ చేతులకు మట్టి అంటకుండా కన్సల్టెన్సీల సహాయంతో బహిరంగంగా మామూళ్లు దండుకుంటున్నా, పట్టించుకోని ఉన్నతాధికారుల తీరు విమర్శలకు తావిస్తున్నది.

◆ బెల్లంపల్లి

3



మంచిర్యాలలోని రిజిస్ట్రేషన్ కార్యాలయం



ఈ ఫొటోలోని వ్యక్తి పేరు కే వెంకటేశ్. బెల్లంపల్లి పట్టణానికి చెందిన ఈయన చెల్లెకు ఆరు నెలల క్రితం పెళ్లి జరిగింది. కల్యాణలక్ష్మి కింద దరఖాస్తు చేసుకునేందుకు వివాహ ధ్రువీకరణపత్రం అవసరమైంది. దీంతో మంచిర్యాలలోని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లాడు. అక్కడి సిబ్బంది, కార్యాలయం ఆవరణలో ఉన్న కన్సెల్టెన్సీలను కలవాలని సూచించారు. ఎందుకని అడిగితే 'వారే అన్నీ చూసుకుంటారు..' అని చెప్పి పంపారు. తీరా వెళ్లి కలిస్తే కన్సల్టెన్సీ నిర్వహకుడు రూ. 1500 డిమాండ్ చేశాడు. వెంకటేశ్ రూ. 200లే కదా అని ప్రశ్నించగా, అలాగైతే మీకు ఇప్పట్లో ధ్రువపత్రం రాదని తేల్చిచెప్పాడు. దీంతో ఏం చేయాలో పాలుపోని వెంకటేశ్, తమది నిరుపేద కుటుంబమని విజ్ఞప్తి చేసి, రూ. వెయ్యి చేతిలో పెట్టడంతో వివాహధ్రువపత్రం అందజేశాడు.

గూండాయిజంపై తిరుగుబావుటా..

- మందమర్రి కాల్పులకు 39 ఏండ్లు
- నాటి చేదు జ్ఞాపకాలను నెమరేసుకుంటున్న కార్మికులు
- అమరుల కోసం స్తూపం నిర్మించాలని డిమాండ్

◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల

మధ్యపేజీల్లో



వ్యాఖ్యానంలో వెంకట్

క్రీడా వ్యాఖ్యాతగా వెంకట్ సత్తా

‘కబడ్డీ... కబడ్డీ... కబడ్డీ..’ అంటూ కూతకు వెళ్లడం ఎంత కష్టమో, ఆ ఆటకు వ్యాఖ్యాతగా వ్యవహరించడం కూడా అంతే కష్టం! 30 సెకన్ల గరిష్ఠ సమయంలోనే బరిలో ఏం జరుగుతుందో టీవీ వీక్షకులకు కళ్లకు కట్టినట్టుగా చెప్పేయాలి. సందర్భోచితంగా పదాలను జోడిస్తూ, ఆకట్టుకునేలా వ్యాఖ్యానించాలి. ‘బరిలో మనమే ఉన్నామా..’ అనే భావన కలిగించేలా గలగల మాట్లాడుతూనే ఉండాలి. సుత్తి లేకుండా సూటిగానూ చెప్పగలగాలి. అలాంటి కీలక విధులను నిర్వహిస్తున్నారు నస్పూర్ మండలకేంద్రానికి చెందిన యువకుడు రేగుళ్ల వెంకట్. - నస్పూర్

నస్పూర్ మండల కేంద్రంలోని రిటైర్డ్‌మెంట్ కాలనీకి చెందిన రేగళ్ల వెంకట్, జాతీయ స్థాయిలో క్రీడావ్యాఖ్యాతగా, యాంకర్‌గా, స్పోర్ట్స్ జర్నలిస్టుగా రాణిస్తున్నారు. స్టార్ స్పోర్ట్స్ ఛానల్ కబడ్డీ తదితర క్రీడల వ్యాఖ్యానాన్ని తెలుగులో ప్రసారం చేస్తుండగా, ఆ ఛానల్‌కు రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించే తెలుగు బృందానికి వెంకట్ నాయకత్వం వహిస్తున్నారు. సరదా సరదా వ్యాఖ్యానంతో, మధ్య మధ్యలో మిమిక్రీతో తనదైన శైలిలో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు.

» ప్రో కబడ్డీలో నస్పూర్ యువకుడి మాటల గారడీ
» యాంకర్‌గా, స్పోర్ట్స్ జర్నలిస్టుగా రాణింపు
» జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతులు

● ప్రోకబడ్డీలో యాంకర్స్ టీం లీడర్‌గా..

గతేడాది ముంబైలో స్టార్ స్పోర్ట్స్ నిర్వహించిన ప్రొకబడ్డీ మ్యాచ్‌లకు యాంకర్స్ లీడర్‌గా, వ్యాఖ్యాతగా వెంకట్ తన ప్రతిభను చాటుకున్నారు. మ్యాచ్‌ల కోసం నాలుగు నెలలు ముంబైలోనే మకాం వేశారు. మ్యాచ్‌లు జరిగేటప్పుడు ప్రతిరోజూ సుమారు 15 గంటల వరకు పనిచేశారు. రాష్ట్రంలోని పలు తెలుగు చానళ్లలో యాంకర్‌గా, స్పోర్ట్స్ రిపోర్టర్‌గా, సబ్‌ఎడిటర్‌గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉన్నది. ఆయా చానళ్లలో క్రీడలకు సంబంధించి అరుదైన కథనాలను తెరకెక్కించారు. ఈ క్రమంలో బెస్ట్ స్పోర్ట్స్ న్యూస్ షో, స్పోర్ట్స్ తెలుగు స్పెషల్ షో విభాగాల్లో రెండు అవార్డులను అందుకున్నారు.

● చిన్నతనం నుంచే మిమిక్రీ..

వెంకట్ తల్లిదండ్రులు కోటయ్య, వెంకటనర్సమ్మ. వీరికి ఈయన రెండో సంతానం. అన్న ఉపేందర్‌తో కలిసి చిన్నతనం నుంచే స్టేజీషోలలో మిమిక్రీ చేసేవారు. పాఠశాలలో ప్రార్థనకు ముందు వార్తలు చదివేవారు. మంచిర్యాలలో ఇంటర్, ఖమ్మంలో డిగ్రీ పూర్తిచేశారు. వెయింట్ లిఫ్టింగ్‌లో యూనివర్సిటీ స్థాయిలో, రాష్ట్ర స్థాయిల్లో అనేక బహుమతులను సాధించారు. అనంతరం జర్నలిజం కోర్సు పూర్తిచేశారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ అధ్వర్యంలోని సెయింట్ అగస్టీన్ కాలేజ్‌లో ఎంబీఏ పూర్తి చేశారు.



అజేయ్ జడేజా చేతుల మీదుగా అవార్డును తీసుకుంటున్న వెంకట్

పరిస్థితులకు అనుగుణంగా..

- రేగళ్ల వెంకట్



మ్యాచ్ పరిస్థితులను పూర్తిస్థాయిలో అర్థం చేసుకొని సమాయానికి అనుగుణంగా స్పందించాలి. క్రీడల్లో మేధావుల సలహాలు, సూచనల ను తీసుకుంటూ నన్ను నేను మెరుగుపరుచుకుంటున్నా. స్పోర్ట్స్ యాంకర్‌గా, టీం లీడర్‌గా, వ్యాఖ్యాతగా రాణించడం వెనుక నా కుటుంబసభ్యులు ముఖ్యంగా నాన్న కోటయ్య, అన్న ఉపేందర్ ప్రోత్సాహం ఎంతగానో ఉన్నది. తెలుగు రాష్ట్రాల్లోని క్రీడల పరిస్థితిపై పీహెచ్‌డీ చేయాలని ఉన్నది. ప్రస్తుతం డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.సీఆర్ఐసీఎన్‌కేహెచ్ఇఎల్.డాట్‌కాం పేరిట ఒక స్పోర్ట్స్ వెబ్‌సైట్‌ను ప్రారంభించాను.

బతుకు పంక్చర్

» ఒకప్పుడు వాడవాడలా సైకిల్ షాపులు
» బైకుల రాకతో క్రమేణా కనుమరుగు
» వృత్తిని నమ్ముకొని ఉన్నవారికి ఉపాధి కరువు



సైకిల్ షాపులో సైకిళ్లను రిపేర్ చేస్తున్న దృశ్యం

ఒకప్పుడు పట్టణాల్లో కాలేజీకి వెళ్లాలన్నా, ఉద్యోగానికి వెళ్లాలన్నా, మార్కెట్‌కు వెళ్లి సరుకులు తేవాలన్నా సైకిల్ కావాల్సిందే! పల్లెల్లో పొలానికి వెళ్లాలన్నా.. పక్క ఊరికి వెళ్లాలన్నా సైకిల్ లేనిది పని నడిచేది కాదు! నాడు సైకిల్, సామాన్యుని జీవితంలో భాగం. కానీ మధ్య, దిగువ మధ్య తరగతి ప్రజల ఆర్థికస్థోమత కాస్త పెరగడంతో బైకులను కొనడం మొదలైంది. గడిచిన దశాబ్దకాలంలో బైకుల మోజు పల్లెలకూ పాకి, క్రమంగా సైకిల్ కనుమరుగైంది. ఫలితంగా ఒకప్పుడు వాడవాడలా సైకిల్ పంక్చర్లు చేస్తూ, వాటిని అద్దెకిస్తూ బతికిన ఎంతోమంది ఉపాధికి దూరమయ్యారు. చాలా మంది షాపులను మూసేసి ప్రత్యామ్నాయ ఉపాధి వైపు మళ్లితే కొందరు మాత్రం అరకొరగా ఉన్న సైకిళ్లనే నమ్ముకొని బతుకుబండి లాగుతున్నారు. - బెల్లంపల్లి టౌన్

● పట్టణాల్లో అద్దెకు..

పల్లెల నుంచి వివిధ పనులపై పట్టణాలకు వచ్చేవారి కోసం బస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్ల ముందు అద్దె సైకిళ్లు అందుబాటులో ఉండేవి. మండలకేంద్రాలు, వివిధ గ్రామాల కూడళ్లలోనూ ఒకటి, రెండు అద్దెషాపులు దర్శనమిచ్చేవి. కావాల్సినవారు తీసుకెళ్లి పని పూర్తయ్యాక తెచ్చి ఇచ్చేవారు. ఇందుకు గంటకు 50 పైసలో, రూపాయో వసూలు చేసేవారు. రోజంతా కావాలంటే రూ.10 ఆలోపే అద్దెకిచ్చేవారు. పనిలోపనిగా సైకిల్ రిపేరింగ్ షాపు కూడా పక్కనే పెట్టుకొని పంక్చర్లు, ఇతర మరమ్మతులు చేస్తూ పొట్టపోసుకునేవారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి వందలాది మంది ఉండేవారంటే అతిశయోక్తి కాదు. కానీ గడిచిన దశాబ్ద కాలంలో ఆటోల సంఖ్య అమాంతం పెరిగిపోయింది. పట్టణాలు, పల్లెల్లో ఎటుచూసినా అవే దర్శనమిస్తున్నాయి. రూ.20 ఆపైన చేతిలో పెడితేచాలు, కోరుకున్న చోట దింపుతున్నాయి. సైకిల్ శ్రమపై ఆధారపడ్డ వాహనం కావడం, నేటి తరం కష్టించేతత్వానికి దూరం కావడం, పైసలంటే లెక్కలేనితనంతో ఆటోలనే ఆశ్రయిస్తున్నది. ఫలితంగా ఒకప్పుడు వాడవాడలా దర్శనమిచ్చిన సైకిల్ అద్దె షాపులు నేడు జిల్లాలో పదికి మించి లేవు.

● సైకిళ్లు లేవు.. పంక్చర్లు లేవు..

ప్రజలు సైకిళ్లను విరివిగా వినియోగించిన కాలంలో పట్టణాల్లో మూలమూలలా, చిన్నచిన్నగ్రామాల్లోనూ పెద్దసంఖ్యలో సైకిల్ రిపేరింగ్ షాపులు ఉండేవి. పంక్చర్లు వేయడం, టైర్లు, ట్యూబులు, రీములు మార్చడం ఇతరత్రా ఎన్నో పనులు చేసేవారు. జిల్లావ్యాప్తంగా వీటిని నమ్ముకొని వేలాది మంది జీవించేవారు. కానీప్రస్తుతం పల్లెటూళ్లలోనూ బైకులే వాడుతుండడంతో సైకిళ్లు కనుమరుగై వీరి ఉపాధి దెబ్బతిన్నది. అరకొరగా ఉన్న సైకిళ్ల కోసం ఎక్కడో ఒకటీ అరా సైకిల్ రిపేరింగ్ షాపులు గుడ్డిదీపాల్లా దర్శనమిస్తున్నాయి.

● సైకిల్ తొక్కడం నామోషీ కానే కాదు..

జిల్లాలో నేటితరం యువతీయువకులు సైకిల్ తొక్కడాన్ని నామోషీగా భావిస్తున్నారు. కానీ ఇది సరికాదు. తమిళనాడు, కేరళ లాంటి రాష్ట్రాల్లో నేటికీ సైకిళ్లనే అధికంగా వినియోగిస్తున్నారు. సైకిల్ తొక్కడం వల్ల ఒంటికి వ్యాయామంతో పాటు పెట్రోల్ ఖర్చులూ మిగులుతాయి. పర్యావరణానికీ మేలు జరుగుతుంది. మనవల్ల పలువురికి ఉపాధి దొరుకుతుంది. ప్రతి ఒక్కరూ సైకిల్ తొక్కడం ఎంతో మంచిదని ఆరోగ్యనిపుణులు, పర్యావరణవేత్తలు చెబుతున్నారు.



సైకిల్ ఎందుకు తొక్కాలంటే..

» శరీరంలోని అన్ని అవయవాలకు వ్యాయామం లభిస్తుంది. తద్వారా శరీరమంతటా రక్తప్రసరణ సక్రమంగా జరుగుతుంది.
» కండరాలు దృఢంగా తయారవుతాయి. కీళ్లు, మోకాళ్ల సమస్యలు దూరమవుతాయి.
» రోజూ గంటపాటు సైకిల్ తొక్కితే 400 నుంచి 450 కాలరీల కొవ్వు కరుగుతుంది. పొట్టను తగ్గించుకోవచ్చు. ఊబకాయం ముప్పును తప్పించుకోవచ్చు.
» సైకిల్ తొక్కడం వల్ల ఒంట్లో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ కరిగిపోయి, మధుమేహం సమస్యలు దరిచేరువు. ఒకవేళ చెక్కర వ్యాధిఉన్నా అదుపులోకి వస్తుంది.
» ప్రతిరోజూ పచ్చని చెట్లను చూస్తూ సైకిల్ తొక్కడం ద్వారా మానసిక ఒత్తిడి దూరమ వుతుంది. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. మతిమరుపులాంటి సమస్యలు దరిచేరవు.
» పొట్టలోని కండరాలు కదలడం వల్ల జీవక్రియమెరుగుపడుతుంది.
» వారానికి 30 కిలోమీటర్ల వరకు సైక్లింగ్ చేస్తే రోగాలు 50 శాతం మేర తగ్గిపోతాయని పలు ప్రయోగాల్లో రుజువైంది.
» సైక్లింగ్ చేసేటప్పుడు శ్వాస తీసుకోవడం, వదలడం వల్ల శ్వాసప్రక్రియ మెరుగుపడుతుంది. తద్వారా ఊపిరితిత్తులు శుభ్ర పడుతాయి. గుండె పదిలంగా ఉంటుంది.

కల్యాణపత్రం కావాలా.. కట్నం సమర్పించుకోండి!

- మంచిర్యాల రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మామూళ్ల దందా..
- ఒక్కో వివాహ ధ్రువీకరణ పత్రానికి రూ.1500 డిమాండ్..
- కన్సల్టెన్సీల సహాయంతో వసూళ్లు
- కలిసివచ్చిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ..

బెల్లంపల్లి, జనవరి 5: నిరుపేద కుటుంబాల్లో ఆడపిల్లల పెళ్లి కోసం ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలుచేస్తున్న సంగతి తెలిసిందే! ఈ పథకాల కింద రూ. 2 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న లబ్ధిదారులకు రూ. 75 వేల ఆర్థిక సాయం అందిస్తున్నది. ఇందుకోసం అర్హులు, వివాహం జరిగిన తర్వాత వివిధ ధ్రువీకరణపత్రాలతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో వివాహ ధ్రువీకరణపత్రం తప్పనిసరిగా సమర్పించాలి. ఈ పత్రాన్ని జిల్లాకేంద్రంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయం జారీ చేయాల్సి ఉంటుంది.

● ఒక్కో పత్రానికి రూ.1500 డిమాండ్..

జిల్లాలోని 18 మండలాల నుంచి వివాహ ధ్రువ పత్రాల కోసం రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వస్తున్న పేదలకు ఇక్కడి ఉద్యోగులు చుక్కలు చూపుతున్నారు. తాము దరఖాస్తులు తీసుకోకుండా కార్యాలయం ఆవరణలో ఉన్న కన్సల్టెన్సీల వద్దకు పంపుతున్నారు. నిబంధనల ప్రకారం రూ.200 ఫీజు తీసుకొని వివాహాన్ని రిజిస్ట్రేషన్ చేసి, ధ్రువపత్రం అందించాలి. కానీ కన్సల్టెన్సీల దగ్గరికి వెళ్తే వారు రూ.1500 డిమాండ్ చేస్తున్నారు. రూ.200లే కదా అంటే అలాగైతే నెలలు పడుతుందని భయపెడుతున్నారు. అడిగినంత చేతిలో పెడితే గంటల వ్యవధిలో పనిపూర్తిచేసి, వివాహ ధ్రువపత్రం చేతిలో పెడుతున్నారు. లేదంటే కాళ్లరిగేలా తిప్పుకుంటున్నారు. దీంతో జిల్లా నలుమూలల నుంచి వ్యయ, ప్రయాసల కోర్చి వస్తున్న పేదలు, మళ్లీ మళ్లీ రాలేక తప్పనిసరి పరిస్థితుల్లో రూ.వెయ్యి నుంచి రూ.1500 దాకా సమర్పించుకుంటున్నారు.

● 'ఆ మాత్రం ఇవ్వలేరా?'

వివాహ ధ్రువపత్రాల కోసం జిల్లా నలుమూలల నుంచి నిత్యం 20మంది దాకా వస్తున్నారు. ఇలా వచ్చేవారిని కన్సల్టెన్సీలు సూటిపోటి మాటలతో వేధిస్తున్నారు. 'రూ.75 వేలు వచ్చినప్పుడు రూ.1500 ఇవ్వలేరా?' అంటూ వెటకారంగా మాట్లాడుతున్నారని పలువురు వాపోతున్నారు. రూ.1500 తామేమీ తీసుకోవడం లేదనీ, అదనంగా ఇచ్చే 1300రూపాయల్లో తమ కమీషన్ తక్కువేననీ, మిగిలిన మొత్తాన్ని కార్యాలయ సిబ్బందికే ఇస్తామని బాహాటంగానే చెబుతున్నారు. దరఖాస్తు చేసుకునేందుకు వచ్చేవారిపై ఒక అంచనాకు వచ్చాక ఒక్కోసారి రూ.2వేల దాకా కూడా వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. రిజిస్ట్రేషన్ కార్యాలయం సాక్షిగా ఇంత అవినీతి బాగోతం జరుగుతున్నా అధికారులెవరూ పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తున్నది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఈ వసూళ్లపర్వానికి అడ్డుకట్ట వేయాలని జిల్లావాసులు కోరుతున్నారు.

● రూ. 1500 ఇచ్చాను..

-జి. అశోక్‌కుమార్, బెల్లంపల్లి



నాకు మూడు నెలల క్రితం పెళ్లి జరిగింది. కళ్యాణ లక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలంటే అధికారులు వివాహ ధ్రువీకరణ పత్రం కచ్చితంగా కావాలన్నారు. దీంతో మంచిర్యాలలోని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లాను. అక్కడి సిబ్బంది సూచన మేరకు ఓ కన్సల్టెన్సీనీ కలిశాను. అతను వివాహధ్రువపత్రం కోసం రూ. 1500 ఇవ్వాలని చెప్పడంతో చేసేదేమీ లేక చేతిలో పెట్టాను. దీంతో అదే రోజు మ్యారేజీ సర్టిఫికెట్ నా చేతిలో పెట్టారు.

● వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు

- రాంబాబు, మంచిర్యాల జిల్లా రిజిస్ట్రార్

వివాహ ధ్రువపత్రాల కోసం ప్రతిరోజూ చాలా మంది కార్యాలయాలనికి వస్తున్నారు. ఫీజు కింద కేవలం రూ. 200 చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేసి, పత్రం చేతిలో పెడతాం. కానీ మ్యారేజీ సర్టిఫికెట్ల కోసం అక్రమంగా వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి రాలేదు. ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఎట్టిపరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులు మధ్యవర్తులకు డబ్బులు ఇవ్వరాదు.



కోటపల్లి సమీపంలో నిండిన ఒర్రె, బీడు భూమిలో పోస్తున్న బోరు



'ఆటో' వ్యథ.. నీటి వృథా..

- ఆటోస్టార్టర్లను తొలగించని రైతులు.. చెరువుల్లా పంట పొలాలు

కోటపల్లి, జనవరి 5: వ్యవసాయ రంగానికి ప్రభుత్వం 24గంటల కరెంట్ ఇవ్వడం, కోటపల్లి మండలంలో నీటి వృథాకు కారణమవుతున్నది. ప్రభుత్వం సదుద్దేశ్యంతో విద్యుత్ అందజేస్తున్నప్పటికీ పలువురు రైతులు నిర్లక్ష్యం వీడడం లేదు. ఆటో స్టార్టర్లను తొలగించాలంటూ అధికారులు సూచిస్తున్నా పెడచెవిన పెడుతున్నారు. ఫలితంగా కరెంట్ ఉన్నంత సేపు మోటార్లు నడుస్తునే ఉన్నాయి. దీంతో నీరంతా బీళ్లు నిండి రోడ్లపై పారుతున్నది. కోటపల్లిలోని హనుమాన్ దేవాలయం వెనుక, కోటపల్లి, చంద్రపూర్ గ్రామాల నడుమ ఇలాంటి దృశ్యాలే కనిపిస్తున్నాయి. చాలాచోట్ల బీడు భూములన్నీ నీటితో నిండి చెరువులను తలపిస్తున్నాయి. కాలువల ద్వారా సమీపంలోని ఒర్రెలు నిండుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదమున్నందున సంబంధిత అధికారులు స్పందించి ఆటో స్టాటర్లను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

నేడు నస్పూర్‌లో రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలు

- సేవాభవన్ మైదానం ముస్తాబు
- బరిలో 10 పురుషుల 8 మహిళల జట్లు
- ఇక్కడే రాష్ట్ర జట్టు ఎంపిక
- అన్ని ఏర్పాట్లు పూర్తి

నస్పూర్, జనవరి 5: నస్పూర్ మండల కేంద్రంలోని నస్పూర్ కాలనీ మనోరంజన్ సముదాయంలో తెలంగాణ స్థాయి నాలుగో అంతర్ జిల్లాల సెపక్‌తక్రా పోటీలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. దీంతో నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సేవా భవన్ మైదానాన్ని అందంగా తీర్చి దిద్దారు. నలు దిక్కులా క్రీడా జెండాలు రెపరెపలాడు తున్నాయి. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి పది పురుషుల జట్లు, ఎనిమిది మహిళల జట్లు ఈ పోటీల్లో పాల్గొంటాయి. ఇక్కడ ప్రతిభ చూపిన క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసి, కేరళలో జరిగే జాతీయస్థాయి పోటీలకు పంపుతారు. శనివారం మధ్యాహ్నం జరిగే పోటీల ప్రారంభోత్స కార్యక్రమానికి ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్యే దివాకర్‌రావు, శ్రీరాంపూర్ జీఎం సుభాని పలువురు హాజరుకానున్నారు. పోటీలకు వచ్చే క్రీడాకారులకు సేవా భవన్‌లో వసతి ఏర్పాటు చేసినట్లు జిల్లా సెపక్‌తక్రా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాథోడ్ రమేశ్, శ్రీనివాసరెడ్డి తెలిపారు. పోటీలకు సింగరేణి యాజమాన్యం స హాయ సహకారాలు అందిస్తుందన్నట్లు చెప్పారు. 2001 లో తెలంగాణ ప్రాంతానికి ఈ క్రీడ పరిచయమైంది. అప్పుడే జిల్లా సంఘం కూడా ఏర్పాటైంది. 2002లో గోలేటిలో తొలిసారిగా జూనియర్స్ అంతర్ జిల్లాల పోటీలు జరిగాయి. అనంతర కాలంలో మంచిర్యాల, లక్సెట్టిపేట, ఉట్నూరు, ఆసిఫాబాద్, బెల్లంపల్లిల్లో క్రీడ ప్రాచుర్యం పొందింది. 2005లో ఉట్నూరు లో అంతర్ జిల్లాల పోటీలు నిర్వహించారు. 2010లో సబ్ జూనియర్స్ జాతీయ స్థాయి పోటీలు జరిగాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సింగరేణి సహకారంలో తాజాగా నస్పూర్‌లో ఈ పోటీలు జరుగుతున్నాయి. 2004 నుంచి 2017 వరకు ఉమ్మడి జిల్లా నుంచి 80 నుంచి 100 మంది వరకు క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు.



మైదానంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న నిర్వాహకులు

రంగవల్లుల వేడుకకు అంతా రెడీ

- నేడు 'ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి' ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీ
- మందమర్రి పట్టణంలోని కార్మెల్ హైస్కూల్‌లో ఏర్పాట్లు పూర్తి



ముగ్గుల పోటీ కోసం ముస్తాబైన కార్మెల్ హైస్కూల్ మైదానం

మంచిర్యాల, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): నేడు మందమర్రి పట్టణంలోని కార్మెల్ హైస్కూల్‌లో 'ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి' ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీ జరగనుంది. 'టాటా జెమినీటీ' సౌజన్యంతో నిర్వహించే ఈ పోటీల కోసం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి ప్రారంభం కానుండగా, శుక్రవారం సాయంత్రానికి 140 మంది మహిళలు తమ పేర్లు నమోదుచేసుకున్నారు. పేర్లు ఇవ్వని మహిళలు కూడా అరగంట ముందు వచ్చి నమోదు చేసుకొని పోటీలో పాల్గొనవచ్చు. ముగ్గువేసేందుకు గరిష్ఠ సమయం 2 గంటలు. పోటీలో మహిళలు మాత్రమే పాల్గొనాలి. చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి. జిల్లాస్థాయిలో మొదటి బహుమతి కింద రూ. 5 వేలు. రెండో బహుమతి కింద రూ. 3 వేలు, మూడో బహుమతి కింద రూ. 2 వేలు అందజేస్తారు. ప్రథమ బహుమతి సాధించిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లోనూ పాల్గొనే అవకాశముంటుంది. ఈ పోటీలకు టేస్ట్ పార్ట్‌నర్‌గా గోల్డ్‌డ్రాప్, ఫ్యాషన్ పార్ట్‌నర్‌గా డిక్సెల్, హెల్త్ పార్ట్‌నర్‌గా అమృత బిందు వ్యవహరిస్తున్నాయి. జిల్లాస్థాయిలో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను మంచిర్యాల పట్టణానికి చెందిన డాక్టర్ స్వరూప హాస్పిటల్, శ్రీకర్ మెడికల్ స్టోర్స్ ఆధ్వర్యంలో అందజేయనున్నారు.

రేపు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సమావేశం

శ్రీరాంపూర్, జనవరి 5: దళిత హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా జనరల్‌బాడీ సమావేశం ఈ నెల 7న మంచిర్యాలలో నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా సహ కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి తెలిపారు. దళితులపై దాడులు, దళితుల హక్కులు, సమస్యలపై ఆందోళన కార్యచరణ నిర్ణయించేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి బీహెచ్‌పీఎస్ జాతీయ కన్వీనర్ గుండా మల్లేష్ హాజరవుతున్నారని పేర్కొన్నారు. మంచిర్యాలలోని లారీ ట్రాన్స్‌పోర్టు కార్యాలయంలో జరిగే సమావేశానికి బీహెచ్‌పీఎస్ జిల్లా బాధ్యులు, ముఖ్య కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

అవీ ఇవీ..

గ్రామసభలు

మంచిర్యాల రూరల్, జనవరి5: హాజీపూర్ మండలంలోని నర్సింగాపూర్, హాజీపూర్ గ్రామాల్లో శుక్రవారం ఆయా పంచాయతీ కార్యాలయ ఆవరణంలో గ్రామసభలు నిర్వహించారు. గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలపై చర్చించారు. రోడ్లు, మురుగు నీటి కాలువలు, వీధి లైట్ల ఏర్పాటుపై చర్చించారు. పలు అభివృద్ధి పనులపై తీర్మాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సేపెల్లి లక్ష్మీ, ఆకుతోట సత్తమ్మ, ఉప సర్పంచ్ కొమ్ము రవి యాదవ్, పంచాయతీ కార్యదర్శులు సమ్మిరెడ్డి, సత్యనారాయణ, వార్డు సభ్యులు జైపాల్‌రె డ్డి, ఖాజాబాయ్, ఏఎన్ఎం జెబి రాణి, సేపెల్లి మొగిళి, నయీం పాషా, అంగన్‌వాడీ పద్మ, కారోబార్‌లు సాగర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎంఐఎం వాల్ పోస్టర్ల విడుదల

మంచిర్యాల అర్బన్, జనవరి5: ఈ నెల 7న ఆదిలాబాద్ పట్టణంలోని మావల వద్ద గల చులుకూరి గార్డెన్స్‌లో ముస్లీం పర్సనల్ లాబోర్డు ప్రత్యేక సమావేశం నిర్వహించుటకు సంబంధించిన వాల్ పోస్టర్లను శుక్రవారం విడుదల చేశారు. మంచిర్యాల పట్టణంలో ఫైనార్టీ ఫంక్షన్ హాల్‌లోని ఎంఐఎం సభ్యులు హాజరై సమావేశానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా షాబీర్ అహ్మద్ మాట్లాడుతూ మావలలో నిర్వహించే సమావేశానికి అసదొద్దీన్ ఓవైసీ రానున్నారని ఈ సమావేశానికి ముస్లీం సభ్యులందరు తరలి వచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అధ్యక్షులు అఫ్జాన్ ముబారక్, షారుక్, యాకుబ్, మినాజ్, తన్వీర్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు అమానుషం

మంచిర్యాల క్రైం, జనవరి5: మహారాష్ట్రలోని కోరెగాంలో దళితులపై దాడులు అమానుషమని ఆర్‌పీఐ నాయకులు దాడులను ఖండిస్తూ శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో దళితులపై అణచివేత, దాడులు పెరిగాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కేసులు పెట్టి చేతులు దులుపుకోవడమే కాకుండా దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీఐ నాయకులు వేముల ప్రేంసాగర్, జైపాల్ సింగ్, నాయకులు ప్రసాద్, లక్ష్మణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ తలాక్ బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరం

మంచిర్యాల క్రైం, జనవరి5: కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో ట్రిపుల్ తలాక్ బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమి లేదన్నారు.

'స్కీం వర్కర్ల సమ్మెను విజయవంతం చేయాలి'

మంచిర్యాల అర్బన్, జనవరి5: ఈ నెల 17న జరగనున్న స్కీం వర్కర్ల దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని స్కీం వర్కర్ల జిల్లా అధ్యక్షులు ప్రకాష్ పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఐసీడీఎస్ ఆశా, ఎన్‌హెచ్‌ఎం లాంటి అనేక సంస్థల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్ల డిమాండ్ సాధించుటకు దేశ వ్యాప్త సమ్మె చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎన్‌డీసీ ప్రియాంకకు వినతిపత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం ఈ


జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత

స్కీంలలో కేంద్ర ప్రభుత్వం పేర్కొన్న నిధులనే కాకుండా అదనపు నిధులను చేయిస్తూ అదనపు పనికి అదనపు వేతనం చెల్లించడం లేదన్నారు. కేంద్ర నుంచి వచ్చిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం డైవర్షన్ చేస్తుందని స్కీం వర్కర్ల డిమాండ్ల సాధనకు సమ్మె చేయక తప్పడం లేదన్నారు. ఈ సమ్మెలో వర్కర్లు, కార్మికులు కదిలి రావాలని ఆయన పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీపతి రావు, ప్రధాన కార్యదర్శి సంకె రవిలు ఉన్నారు.

విద్యార్థులకు శిక్షణ శిబిరం

జన్నారం, జనవరి5: మండలంలోని వికాస్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్)ఆధ్వర్యంలో షైన్ స్కూల్ సౌజన్యంతో కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న లైఫ్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్‌పై వారం పాటు శిక్షణ శిబిరాన్ని నిర్వహించినట్లు కరస్పాండెంట్ అంజిత్‌రావు తెలిపారు.

పశువులకు టీకాలు

మంచిర్యాల రూరల్, జనవరి5:హాజీపూర్ మండలంలోని కర్ణమామిడి, పడ్తనపల్లి గ్రామంలో శుక్రవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్యురాలు సరిత రైతులకు పశు వ్యాధులపై అవగాహన కల్పించారు. రైతులు పశువులను జాగ్రత్తగా పెంచాలన్నారు.

అంధుల పాఠశాలలో బ్రెయిలీ జయంతి వేడుకలు


అంధులను అభినందిస్తున్న ఎన్‌డీసీ ప్రియాంక

మంచిర్యాల అర్బన్, జనవరి5: మంచిర్యాల పట్టణంలో సాయి అంధుల పాఠశాలలో లూయి బ్రెయిలీ 210 జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ సంయుక్త పాలనాధికారి ఆర్డీ ప్రియాంక ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అంధ విద్యార్థులు పాడిన గీతాలు, వివిధ విచిత్ర వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ అంధుల అక్షర ప్రదాతను ఎన్నటికీ మరువలేమన్నారు. అంధులు అన్ని రంగాల్లో మిగతా వారితో సమానంగా ఎదుగుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు అశోక్‌రావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

'సమాజ సేవే లక్ష్యంగా ముందుకు పోతున్నాం'

మంచిర్యాల టౌన్, జనవరి 05: సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గురిజాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గురిజాల రాధాకిషన్‌రావు తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని అర్చనటెక్స్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా తమ కుటుంబం సమాజ సేవ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఆర్థిక చేయూత నందించేదుకే ప్రత్యేకంగా ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా సమాజహిత కార్యక్రమాలు చేయాలనే సదుద్దేశంతో నిరుపేద కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు సామూహిక వివాహాలు జరిపించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం మార్చి 8న జిల్లా కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్‌హాలులో ట్రస్ట్ చేత నిర్ణయించబడిన 25 జంటలకు కుల, మతాలకు సంబంధం లేకుండా వివాహాలు జరిపించనున్నట్లు తెలిపారు. వివాహాలకు సంబంధించి ట్రస్ట్ ఆధ్వర్యంలో బంగారు గంటె పుస్తెలు, వధువుకు పెళ్లి బట్టలు (ఒక జత అదనంగా) అందజేయడంతోపాటు ఇరువైపులా 20 మంది చొప్పున భోజన సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. వివాహం చేసుకొనే జంటలు ఈ నెల 20లోగా తమ దరఖాస్తు ఫారాలను అందజేయాలన్నారు.

'క్రీడలతో మానసిక ఉల్లాసం'

నస్పూర్, జనవరి5: సమీర్ లేని లోటు ఏనాటికి తీర్చలేమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మంచిర్యాల శాసన సభ్యుడు నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. నస్పూర్ మండల కేంద్రంలో శుక్రవారం అబ్దుల్ సమీర్ స్మారక క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇటీవల మృతి చెందిన టీఆర్‌ఎస్ యూత్ విభాగం కార్యదర్శి అబ్దుల్ సమీర్ కుటుంబ సభ్యులకు నాయకులు, క్రీడాకారులు ప్రగాఢ సానుభూతి, సంతాప్ని తెలియపర్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమీర్ స్మారకార్థం పోటీలను నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఇలాంటి పనులు చేయడం మూలంగా సమీర్ ఆత్మకు శాంతి చేకూర్చినవారమవుతామన్నారు. క్రీడల వలన క్రమశిక్షణ, స్నేహ భావం చేకూరుతుందన్నారు. సమీర్ స్మారక క్రికెట్ పోటీలను ఆతని మేనమామ, ఎంపీటీసీ సభ్యుడు షైమద్, కుటుంబ సభ్యుల అధ్వర్యంలో నిర్వహిస్తుండగా, మిత్ర బృందం


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

ఆర్గనైజింగ్ చేస్తుంది. తొలి రోజున 16 జట్లు రాగా పోటీల్లో గెలుపొందిన జట్టుకు రూ.20 వేలు, రన్నర్ జట్టుకు రూ.10 వేలు, ఇతర బహుమతులు ఉంటాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బేర సత్యనారాయణ, ఎమ్మెల్యే తనయుడు విజిత్‌రావు, సర్పంచులు రాజేశ్, కిష్టయ్య, ఎంపీటీసీలు షైమద్, శ్రీదేవి, సులోచన, సుధాకర్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతి, మాజీ సర్పంచ గోపాల్‌రావు, నాయకులు కొప్పర్తి రాజం, రామస్వామి, భీమయ్య, బుజ్జన్న, బుర్ర కిరణ్, దెబ్బటి రామన్న, వాహిద్ పాషా ఉన్నారు.

దివ్యాంగులకు హెల్త్‌కార్డు అందజేత

దండేపల్లి జనవరి 5: వికలాంగు పిల్లలను చిన్న చూపు చూడకుండా దివ్యాంగులను చేరదీసి ఆదరించాలని స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పాదర్ రోబిన్, పాఠశాల హెచ్ఎం అక్కల మల్లేశం అన్నారు. డయాసిస్ ఆఫ్ ఆదిలాబాద్ హ్యూమన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నేషనల్ ట్రస్టు ద్వారా నిరామయ ఆరోగ్య బీమా పథకంపై దండేపల్లి భవిత కేంద్రంలో దివ్యాంగు పిల్లలు, వారి తల్లిదండ్రులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు.అనంతరం 12 మంది దివ్యాంగులకు మంజూరైన 1లక్ష వరకు బీమా ఇన్సరెన్స్ కార్డులను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంగవైకల్యం ఉన్న ప్రతీ వికలాంగు విద్యార్థుల పట్ల గౌరవం ఉండాలన్నారు. ఏమాత్రం న్న చూపు చూడవద్దన్నారు. వారి మనతో సమానంగా చూసుకున్నప్పుడే వారిలో మనోస్థైర్యాన్ని నింపిన వాళ్లమవుతామన్నారు. దివ్యాంగుకు మంజూరైె హెల్త్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సంస్థ కో ఆర్డినేటర్ మడుపు సత్యనారాయణ నిరామయ పథకంలో వివరాలు , దాని దరఖాస్తులు ఎలా చేసుకోవాలని దానిపై వివరించారు. ఈకార్యక్రమంలో భవిత కేంద్రం రిసోర్స్ పర్సన్ రాయమల్లు, సంస్థ కో ఆనేటర్ సత్యనారాయణ, భవిత కేంద్రం సిబ్బంది లక్ష్మీ, సంస్థ సిబ్బంది రాధిక, దేవదాస్, తదితరులు ఉన్నారు.

మహా కుంకుమాభిషేకం...

నస్పూర్, జనవరి5: నస్పూర్ మండలం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ లక్ష్మి గణపతి దేవాలయంలో శుక్రవారం సంకట హర చతుర్థి సందర్భంగా హోమం నిర్వహించారు. ఉదయం 4.30 గంటలకు షోడశ ద్రవ్యాభిషేకం, 8.30 గంటలకు లక్ష్మి గణపతి హోమం ఘనంగా జరిపారు. స్వామి వారిని దర్శించుకుని ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేశారు. సాయంత్రం గంటలకు 108 కిలోల కుంకుమతో మహా కుంకుమాభిషేకం నిర్వహించారు.

'కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సమస్యల పరిష్కారం'

మంచిర్యాల టౌన్, జనవరి5: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు దూరమవుతాయని మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు సతీమణి కొక్కిరాల సురేఖ అన్నారు. గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె మంచిర్యాల మునిసిపాలిటీ పరిధిలోని 27వ వార్డు సబ్ స్టేషన్ రోడ్డులో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో అన్ని


మహిళలతో మాట్లాడుతున్న కొక్కిరాల సురేఖ

వర్గాల ప్రజలు అభద్రతా భావనలో ఉన్నారని, తమ సమస్యలకు పరిష్కారం ఎప్పుడు లభిస్తుందోనని ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రజారాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, మంచిర్యాల అభ్యర్థి ప్రేంసాగర్‌రావుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పదాల మాధవి, పట్టణ బాధ్యులు పెంట రజిత ఉన్నారు.

మందకృష్ణ మాదిగను భేషరతుగా విడుదల చేయాలి

నెన్నెల, జనవరి 5 : 23 ఏళ్లుగా న్యాయమైన డిమాండ్ అయిన ఎస్సీ లలో ఏ, బీ, సీ, డీ వర్గీకరణ కోసం రాజ్యాంగ బద్ధంగా పోరాటం చేస్తున్న ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు, జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను భేషరతుగా విడుదల చేయాలని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఎంఈఎఫ్) జిల్లా అధికార ప్రతినిధి అశోక్ కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారంవారు మాట్లాడుతూ. .రాజ్యాంగ బద్ధంగా, సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్తున్న నాయకత్వం పైన అణిచివేత ధోరణిని ప్రభుత్వం మానుకోవాలన్నారు. ఎంఈఎఫ్ ఉద్యోగులు కల్వల రాజగట్టయ్య, జలంపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

» జిల్లా పశువైద్యాధికారి ఎల్లన్న

నెన్నెల, జనవరి 5: పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని జిల్లా పశువైద్యాధికారి ఎల్లన్న సూచించారు. నెన్నెలలో శుక్రవారం నిర్వహించిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధిని సమూలంగా నిర్మూలించడాని ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. గాలికుంటు వ్యాధితో పశువులకు నష్టం జరిగే ప్రమాదముందని, ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడితే వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. జనవరి 13 వరకు గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ శిబిరాలను గ్రామాల్లోని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. శిబిరం ఉన్న రోజజు పశువులను మందలకు పంపకుండా అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో నెన్నల పశువైద్యుడు దిలీప్, రైతులు తదితరులు ఉన్నారు.



నెన్నెలలో, భీమిని పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్న ఎల్లన్న

» **వ్యాధి నిరోధక చర్యలు..**

భీమిని, జనవరి 5: పశుసంపదలో వ్యాధి నిరోధక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ ఎల్లన్న అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీపూర్‌లో గాలికుంటు నివారణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహాయంతో 13వ విడత టీకాల కార్యక్రమాన్ని గత నెల 29 నుంచి ఈనెల 13 వరకు వేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 3.16 లక్షల పశువులకు టీకాలు వేసే లక్ష్యం నిర్దేశించగా 40 శాతం పూర్తి చేశామని వెల్లడించారు. ప్రభుత్వం అందించిన గొర్రెల యూనిట్లతో లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నారని ఆయన చెప్పారు. జిల్లాలో 4,306 యూనిట్ల సబ్సిడీ గొర్రెలను ఇప్పటి వరకు పంపిణీ చేయగా 5,833 యూనిట్లు లక్ష్యం ఉదని తెలిపారు. సబ్సిడీ గొర్రెలలో 2,300 మృత్యువాత పడ్డాయన్నారు. చనిపోయిన వాటిలో 70 శాతం గొర్రెలకు ఇన్సూరెన్స్ వర్తించాయని మిగతా వాటికి త్వరలోనే వర్తించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సబ్సిడీ గొర్రెలు చనిపోయిన వెంటనే మండల పశువైద్యాధికారికి సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలో రైతులకు 75 శాతం సబ్సిడీపై రూ. 11,880లతో గడ్డిని కత్తిరించే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి సందీప్, వెటర్నరీ అసిస్టెంట్ సంతోష్, రైతులు ఉన్నారు.

» **శిబిరాలను వినియోగించుకోవాలి..**

కన్నెపల్లి, జనవరి 5 : మండలంలో ఏర్పాటు చేస్తున్న గాలికుంటు నివారణ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి ఎల్లన్న సూచించారు. శుక్రవారం మండలంలోని పోలంపల్లిలో గాలికుంటు నివారణ శిబిరాన్ని ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ శీతాకాలంలో మారుతున్న వాతావరణ పరిస్థితులతో మూగజీవాలకు సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని తెలిపారు. వాటి నుంచి పశువులను కాపాడుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఆయన వెంట జన్కపూర్ పశు వైద్యాధికారి హారిక, రైతులు, తదితరులు ఉన్నారు.

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం

బెల్లంపల్లి, జనవరి 5 : ముస్లీం మహిళల జీవనోద్ధరణకు ఉద్దేశించిన ట్రిపుల్ తలాక్ బిల్లును రాజ్యసభలో ఆమోదించకుండా అడ్డుకున్నందుకు నిరసనగా శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తాలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొయ్యల ఏమాజీ మాట్లాడుతూ ముస్లీం మహిళల జీవితాల్లో వెలుగులు నింపడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ట్రిపుల్ తలాక్ బిల్లును తెచ్చారన్నారు. లోక్‌సభలో ఆమోదం పొందిన బిల్లును కాంగ్రెస్ పార్టీ రాజ్యసభలో ఆమోదం పొందకుండా అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. వెంటనే బిల్లును ఆమోదింపజేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో ఉన్నది ఒకే మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషనX

బెల్లంపల్లి టౌన్, జనవరి 5: రాష్ట్రంలో ఉన్నది ఒకే మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషనX తమకు మరో సంఘం లేదని కొంత మంది కావాలని మంచిర్యాల జిల్లాలో ఓ సంఘం పేరుతో ప్రజలను క్రీడాకారులను, ప్రజాప్రతినిధులను, అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషనX రాష్ట్ర ఉపాధ్యక్షుడు కటకం రఘు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె రాజ్‌మహ్మద్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి ఆరేపల్లి శ్రీనివాస్ తెలిపారు. బెల్లంపల్లిలోని తమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో గల మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషనX జాతీయ, అంతార్జాతీయ ఏషియనX మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసీయేషనX కు అనుబంధ సంఘమని పేర్కొన్నారు. 35 సంవత్సరాలుగా ఈ సంఘం పనిచేస్తుందని తెలంగాణ ఏర్పాటైన తర్వాత రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషనX గా 4 సంవత్సరాల క్రితం రిజిష్టర్ నంబర్ 668/2011తో పని చేస్తుందని వారు తెలిపారు. గతంలో ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు ఉమ్మడి సంఘంగా ఉందని తెలిపారు. ఇప్పటి వరకు తమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక రాష్ట్ర, జాతీయ వెటరనX అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించి అనేక మందిని జాతీయ, అంతర్జాతీయ పోటీలకు పంపించడం జరిగిందని వారు వివరించారు. ఆ సంఘం పేరుతో చలమని అవుతున్న సంఘంపై మాస్టర్స్ జాతీయ అథ్లెటిక్స్ అసోసియేషనX నాయకులు కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు హైకోర్టులో కేసు ధాఖలు చేశారని వారు పేర్కొన్నారు. సమావేశంలో సంఘం జిల్లా కోశాధికారి యాదండ్ల బాస్కర్, కార్యవర్గ సభ్యులు యాదండ్ల బలరాం, మురళి, కిషనX తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కటకం రఘు

డిజిటల్ తెలంగాణ కోసం కృషి చేయాలి

బెల్లంపల్లి, జనవరి 5 : ఐటీ మంత్రి కేటీఆర్ ప్రవేశపెట్టిన డిజిటల్ తెలంగాణ కోసం ప్రతి ఒ క్కరు కృషి చేయాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం న్నయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కాసిరెడ్డిపల్లి గ్రామంలో మన తెలంగాణ డిజిటల్ తెలంగాణ తౌగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో డిజిటల్ తెలంగాణ కోసం అధికారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికే దేశంలో తెలంగాణ రాష్ట్రం డిజిటల్ సేవలు వినియోగించడంలో ముందుందన్నారు. ప్రభుత్వం టీ హబ్ , టీ వాలెట్‌తో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు సైతం ఆనX లైనX లో నిర్వహిస్తుందన్నారు. కాసిరెడ్డిపల్లి గ్రామ ప్రజలందరికి డిజిటల్ సేవల గురించి తౌగాహన కల్పించేందుకు భవిత డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ భావనారుషి ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు భాగస్వామ్యం కావడం గొప్ప విషయమన్నారు. రాష్ట్రంలోనే బెల్లంపల్లి నియోజకవర్గాన్ని డిజిటల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం డిజిటల్ తెలంగాణకు సంబంధించిన గోడ ప్రతులు విడుదల చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సురేందర్‌రావు, ఎంపీపీ సుభాష్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మనX నర్సింగం, భవిత డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్‌భావనారుషి, ప్రిన్సిపల్ కన్నారావు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిన్నయ్య

నిధులు కేటాయించడంపై నాయకుల హర్షం

బెల్లంపల్లి టౌన్, జనవరి 5: బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసీ గ్రౌండ్ సమస్య పరిష్కారంకై మందమర్రి జీఎం రాఘవులు నిదులు చేయడం పట్ల శుక్రవారం తెలంగాణ స్వామి వివేకానంద వాకర్స్ అసోసీయేషనX సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల ఆ సంఘం నాయకులు ఏఎంసీ గ్రౌండ్‌లో నెలకొన్న సమస్యను పరిష్కారించాలని బెల్లంపల్లి మున్సిపల్ కమిసనర్‌కు వినతి చేశారు. స్పందించిన మందమర్రి జీఎం రాఘవులు ఏఎంసీ గ్రౌండ్ అభివృద్ధికి రూ. 22లక్షల 77వేలు, గ్రౌండ్ చుట్టు చైనX లింక్‌మెనX ఫెన్సింగ్, మేయినX గేయిట్లకు రూ.16,లక్షల40 వేల562, తిలక్ గ్రౌండ్‌లో వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి రూ. 10లక్షల31వేల448 రూపాయలు కేటాయించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్వామి వివేకానంద వాకర్స్ అసోసీయేషనX సంఘం నాయకులు బెల్లంపల్లిలో జనరల్‌బాడి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సమస్యపరిష్కారానికి నిధులు కేటాయించిన మందమర్రి జీఎంకు, సమకరించిన మందమర్రి, బెల్లంపల్లి, సివిల్ అకౌంట్స్ అధికారులకు ఆ సంఘం నాయకులు తెలిపారు. సమావేశంలో వాకర్స్ అసోసీయేషనX అధ్యక్షులు పి బొంద్యాలు, ప్రాధాన కార్యదర్శి గజెల్లి వెంకటయ్య, మాజి మున్సిపల్ చైర్మనX మత్తమారి సూరిబాబు, వాకర్స్ గౌరవ అధ్యక్షులు పులియాల రవికుమార్, బెల్లంపల్లి ఎంఈఓ శ్రీధరస్వామి, తదితరలు ఉన్నారు.



మాట్లాడుతున్న గజెల్లి వెంకటయ్య

అవీ ఇవీ...

సబ్ కలెక్టర్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు

బెల్లంపల్లి, జనవరి 5 : బెల్లంపల్లి నూతన సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రాహుల్‌రాజ్‌ను శుక్రవారం పలువురు ప్రజాప్రతినిధులు ఆ యన చాంబర్‌లో కలిశారు. ఎఎంసీ చైర్మనX నర్సింగం సబ్ కలెక్టర్‌కు పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మనX రేణికుంట్ల ప్రవీణ్ శాలువా కప్పి సబ్ కలెక్టర్‌ను సన్మానించారు. పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బెల్లంపల్లి అభివృద్ధికి కృషి చేయాలని విన్నవించారు.

బెల్లంపల్లి టౌన్, జనవరి5: నూతనంగా బెల్లంపల్లికి సబ్‌కలెక్టర్‌గా వచ్చిన రాహుల్‌రాజ్‌ను శుక్రవారం మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మనX రేణికుంట్ల ప్రవీణ్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ప్రవీణ్ సబ్ కలెక్టర్‌కు పుశ్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని సమస్యలు పరిస్కరించడంలో ముందుడాలని సూచించారు. అంతేకాకుండా బెల్లంపల్లిలో సబ్ కలెక్టర్ ఏర్పాటు కావడం ఎంతో అభినందనీయన్నారు. అంతకు ముందు ప్రవీణ్ సబ్‌కలెక్టర్ రాహుల్ రాజ్‌ను శాల్వతో సన్మానించారు.

బెల్లంపల్లిలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొప్పదండి దుర్గాభవాణి శుక్రవారం సబ్‌కలెక్టర్ ను కోరారు. బెల్లంపల్లిలో బస్‌డిపో, కృషివిజ్ఞానకేంద్రం, మెడికల్ కళాశాల, క్రీడాకాళాశాల, సబ్‌రిజిసట్టర్ కార్యాలయంలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో సబ్ కలెక్టర్ సహకరించాలని తెలిపారు. అంతేకాకుండా నూతనంగా బెల్లంపల్లికి సబ్ కలెక్టర్‌గా వచ్చిన రాహుల్‌రాజ్‌ను దుర్గాభవణి పుష్పగుచ్చం ఇచ్చి శుభకాంక్షలు తెలిపారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన

బెల్లంపల్లి టౌన్, జనవరి 5: బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచX ఛ సర్వేక్షనX పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా చైర్ పర్సనX మాట్లాడుతూ ఈ ర్యాలీ ప్రత్యేకంగా పురపాలక ఆనX లైనX సేవలు, స్వచ్ఛభారతX , తడిపొడి చెత్త, ప్లాస్టిక్ నిషేదం, బహిరంగ మలమూత్ర నిషేదంలపై నిర్వహించినట్లు తెలిపారు. అంతేకాకుండా స్వచ్ఛతపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ ర్యాలీ 33వ వార్డు నుంచి మొదలుకోని కన్నాల బస్తీ చివర వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గోదుమాల రాజు, 33వ వార్డు కౌన్సిలర్, కాంగ్రేస్‌మున్సిఫల్ ఫ్లోర్‌లీడర్ కట్కం సతీశX , ఐకేపీ స్టాఫ్ సభ్యులు దుర్గయ్య, కిషోర్, రామకృష్ణ, ఐకేపీ మహిళా సంఘాలు, 33వ వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ బిట్స్..

విద్యుత్‌ స్తంభం విరిగిపడి ఒకరికి తీవ్ర గాయాలు

జైనూర్, జనవరి 5: మండలంలోని ఊసెగాంలో శుక్రవారం విద్యుత్ స్తంభం విరిగి పడి జంగాంకు చెందిన మడప సూర్యరావుకు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన మడప సూర్యారావు పశువులు రెండు రోజులుగా తప్పి పోవడంతో ఆచూకీ కోసం ఊసెగాంకు వచ్చాడు. ఆటో దిగి రోడ్డు పక్కన నిలబడగా ఉట్నూర్ నుంచి జైనూర్‌కు వస్తున్న లారీ అదుపు తప్పి విద్యుత్ స్తంభంను ఢీకొట్టింది. దీంతో స్తంభం విరిగిపడి సూర్యారావుపై పడింది. గాయపడ్డ సూర్యారావును హైదరాబాద్‌కు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఓటమి భయంతోనే ఎన్నికలకు దూరం

కాసిపేట, జనవరి 5: ఓరియంట్ సిమెంట్ కంపెనీలో గడువు ముగిసినప్పటికీ ఓటమి భయంతోనే గుర్తింపు సంఘం ఎన్నికలకు దూరంగా ఉంటున్నదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు కొయ్యల హేమాజీ విమర్శించారు.. శుక్రవారం సోమగూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓరియంట్ సిమెంట్ కంపెనీల్లో ఎన్నికల గడువు ముగిసి రెండు నెలలు గడిచిందన్నారు. కాగా ప్రస్తుత అధ్యక్షుడు రాముల్ నాయక్ ఎన్నికలను నిర్వహించడం లేదన్నారు. కార్మికులకు న్యాయం చేయడంలో వైఫల్యం చెందిన నేపథ్యంలో గుర్తింపు సంఘం బాధ్యతల నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బీ కేషవరెడ్డి, జాయింట్ సెక్రటరి ప్రకాష్, ఆర్గనైజింగ్ సెక్రటరి సుధాకర్, నాయకుడు భాస్కర్ పాల్గొన్నారు.

అమ్మకానికి పోలీస్ వాహనాల పాత టైర్లు

కోల్‌సిటీ, జనవరి 5: రామగుండం కమిషనరేట్ పరిధిలో పోలీస్ వాహనాలకు సంబంధించి 164 పాత టైర్లు, ట్యూబ్‌లు, వాహనాల విడిభాగాలు, 50బ్యాటరీలు విక్రయించనున్నామని కమిషనర్ విక్రమ్‌జీత్‌దుగ్గల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం హెడ్ క్వార్టర్‌లో అమ్మకానికి పెట్టిన టైర్లు, సామగ్రి ప్రదర్శించనున్నామని, ఆసక్తి గల వారు ఆర్ఐ మధుకర్ 9440795069లో సంప్రదించాలని సూచించారు.

గిరిజన గూడాల్లో ప్రశాంతత

జన్నారం, జనవరి 5 : మండలంలోని గిరిజన, ఆదివాసీ గూడాలలో ప్రశాంత వాతావరణం నెలకొంటున్నది. 15 రోజులుగా మండలంలో 144 సెక్షన్ విధించడంతో పాటు ప్రతీ గిరిజన, ఆదివాసీ గూడాలలో పోలీసుల పికెటింగ్ ఏర్పాటు చేశారు. ఏసీపీ గౌస్‌బాబా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపడుతూ శాంతిగా ఉండాలని గ్రామస్థులకు పిలుపునిస్తున్నారు.

భీమా- కోరెగావ్ ఘటనకు నిరసనగా

వాంకిడిలో బంద్‌కు పిలుపు

- పలువురు నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- విడుదల చేయాలని పోలీస్‌స్టేషన్‌ ఎదుట దళితుల ఆందోళన

వాంకిడి, జనవరి 5: మహారాష్ట్రలోని భీమా- కోరెగావ్‌లో దళితులపై దాడి చేసిన దుండగులను శిక్షించాలని శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బంద్ పాటించారు. ఈ సందర్భంగా పాఠశాలలు, కిరాణదుకాణాలు, హోటళ్లు, ప్రైవేట్ వ్యాపారసంస్థలు మూసివేశారు. నాగ్‌పూర్- హైదరాబాద్ అంతర్రాష్ట్ర రహదారిపై ఘటనకు బాధ్యులైన వారి దిష్టిబొమ్మ దహనం చేశారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ భవనంలో అంబేద్కర్, గౌతమ బుద్ధుడి చిత్రపటాలను పూలమాలు వేసి నివాళులు అర్పించారు. జిల్లాలో ఆదివాసీలు, లంబాడాల మధ్య కొనసాగుతున్న ఆందోళనల నేపథ్యంలో మండలంలో 144 సెక్షన్ అమలులో ఉంది. దీంతో అనుమతి లేకుండా బంద్ నిర్వహించినందుకు 21 మంది అంబేద్కర్ యువజన సంఘం నాయకులను ముందుస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న దళితులు మహిళలు భారీ ఎత్తున పోలీస్ స్టేషన్‌కు తరలివచ్చి అదుపులోకి తీసుకున్న నాయకులను విడుదల చేయాలని ఆందోళనకు దిగారు. రెండు గంటల పాటు దళితులు, మహిళలు స్టేషన్ ముందు బైఠాయించడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సీఐ శ్రీనివాస్ ఎస్సై రాజు నాయకులను బైండోవర్ చేసి విడుదల చేయడంతో దళితులు ఆందోళన విరమించారు. డీఎస్పీ సత్యనారాయణ, సీఐ శ్రీనివాస్, ఎస్సై రాజు ఆధ్వర్యంలో బారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

21 మంది బైండోవర్...

మండలంలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున అనుమతి లేకుండా బంద్‌కు పిలుపునిచ్చినందున 21 మంది నాయకులను శాంతి భద్రతల్లో భాగంగా అదుపులోకి తీసుకుని బైండోవర్ చేసి విడుదల చేసినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. అదుపులో తీసుకున్న వారిలో అశోక్, విలాస్, హిరిషన్, తుకుడు, శ్యాంరావు, రోషన్, అరున్, కమలాకర్ తదితరులు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.



వాంకిడిలో మూసి ఉన్న దుకాణాలు

ఫిట్‌నెస్‌లేని మున్సిపల్ వాహనాలు సీజ్


వాహనాలను సీజ్ చేస్తున్న ఎంవీఐ వివేకానందరెడ్డి

మంచిర్యాల రూరల్, జనవరి 5 : ఫిట్‌నెస్ లేకుండా తిరుగుతున్న మున్సిపాలిటీకి చెందిన రెండు ఆటో ట్రాలీలు, రెండు ట్రాక్టర్లను మంచిర్యాల జిల్లా రవాణాశాఖ అధికారులు సీజ్ చేశారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ)వివేకానందరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీకి చెందిన పలు వాహనాలను తనిఖీ చేశారు. వాహన పన్ను, ఫిట్‌నెస్, పర్మిట్ బీమా లేకుండా తిరుగుతున్నట్లు సిబ్బంది గుర్తించారు. డ్రైవర్లకు కూడా లైసెన్స్ లేదని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంవీఐ వివేకానంద రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీకి చెందిన వాహనాలు ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు తిరుగుతున్నాయని తెలిపారు. ట్రాక్టర్లు, ఆటో ట్రాలీలు నడుపుతున్న డ్రైవర్లు కూడా లైసెన్స్ లేని విషయం బయట పడిందన్నారు. ఈ క్రమంలో ఎలాంటి ప్రమాదాలు జరిగినా కార్మికులకు సమస్యలు ఎదురవుతాయని స్పష్టం చేశారు. మున్సిపాలిటీకి చెందిన వాహనాలన్నింటికీ ధ్రువీకరణ పత్రాలు పొందాలని సూచించారు. లేని పక్షంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

జైనూర్, జనవరి 5: మండలంలోని కింకాపల్లి సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందాడు. ఈ ఘటనలో మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో వాంకిడి మండలం కిర్డి గ్రామానికి చెందిన గౌత్రె వినోద్(25) మృతి చెందగా అన్నారావుతో పాటు మరో బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. వీరు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి గ్రామానికి వెళ్లి ద్విచక్ర వాహనంపై తిరిగి స్వగ్రామానికి వస్తుండగా జైనూర్ మండలం కింకాపల్లి వద్ద అడవి పందుల గుంపు అకస్మాత్తుగా రోడ్డుపైకి వచ్చింది. దీంతో ద్విచక్ర వాహనం అడవిపందులను ఢీకొట్టింది. ఈ మేరకు రోడ్డుపై వేగంతో పడిపోవడంతో గౌత్రె వినోద్ అక్కడికక్కడే మృతి చెందాడు. అన్నారావుతో పాటు బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. సిర్పూర్(యూ) ఎస్సై రామారావు, జైనూర్ ఏఎస్సై ఊశన్న క్షతగాత్రులను జైనూర్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'పాలిథీన్ కవర్లు వినియోగిస్తే చర్యలు'

మంచిర్యాల టౌన్, జనవరి 5: పాలిథీన్‌ కవర్లు వినియోగించే వినియోగదారులపై చర్యలు తీసుకుంటామని మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ తెలిపారు. మునిసిపాలిటీ పరిధిలో దుకాణాలు, వీధి వ్యాపారులు విపరీతంగా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తుండటంతో కమిషనర్ నేతృత్వంలో గురువారం రాత్రి మార్కెట్ ఏరియాలోని పలు దుకాణాల్లో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మైక్రాన్‌లకన్నా తక్కువ మందంగల కవర్లను విక్రయిస్తున్న వారికి రూ. 4 వేల వరకు జరిమానా విధించారు. అనంతరం వీధి వ్యాపారులకు శుక్రవారం మునిసిపల్ కార్యాలయ ఆవరణలో ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 50 మైక్రాన్‌ల కన్నా తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్లు పర్యావరణానికి తీవ్రంగా నష్టం కలిగిస్తాయని తెలిపారు. ఆయా కవర్ల వినియోగాన్ని ప్రభుత్వం నిషేధించిందని చెప్పారు. వాటిని విక్రయించే వ్యాపారులపై, ఉపయోగించే వినియోగదారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇక నుంచి క్రమం తప్పకుండా అన్ని దుకాణాల సముదాయాలు, కిరాణాషాపులు, చిరు వ్యాపారుల వద్ద తనిఖీలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. పట్టుబడిని వారికి పెద్ద మొత్తంలో జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. సమావేశంలో పలువురు మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్

పులి చర్మం మాయంపై కొనసాగుతున్న విచారణ

బెజ్జూరు, జనవరి 5 : మండలంలో పట్టుబడ్డ పులి చర్మం మాయం కావడం కలకలం రేపుతున్నది. 2016 నవంబర్ 21న బెజ్జూరు రేంజ్ పరిధిలోని హేటిగూడ గ్రామ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న పులి చర్మాన్ని స్థానిక అటవీశాఖ అధికారులు స్వాధీన పర్చుకున్నారు. మహారాష్ట్రలో చంపిన పులి చర్మాన్ని తరలిస్తూ పట్టుబడడంతో ఈ మేరకు అధికారులు స్థానిక అటవీ శాఖ కార్యాలయంలో భద్రత పరిచారు. కాగా కొద్ది రోజులుగా పులి చర్మం కనిపించడం లేదు. ఈ విషయంపై అటవీశాఖ అధికారులు విచారణ జరుపుతున్నారు. స్థానిక అటవీ శాఖ అధికారుల అదుపులో ఓ గదిలో భద్ర పరిచిన పులి చర్మం ఏ విధంగా మాయమైందన్న దానిపై రేంజ్ అధికారి రామ్మోహన్‌రావు ప్రత్యేకంగా విచారణ చేపడుతున్నారు. కింది స్థాయి అటవీ శాఖ అధికారులే పులి చర్మాన్ని ఇతర ప్రాంతంలో విక్రయించినట్లుగా ప్రచారంలో ఉన్నది. ఈ విషయమై రేంజ్ అధికారి రామ్మోహన్‌రావును వివరణ కోరగా పూర్తి స్థాయిలో విచారణ చేపడుతున్నామని బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.


అధికారులు స్వాధీనం చేసుకున్న పులి చర్మం(ఫైల్)

దినఫలాలు


అదృష్టసంఖ్యలు : 6,8,9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆరోగ్యం మెరుగువుతుంది. ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పై అధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు, వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పొదుపు పథకాలు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): సమీక్షలకు అనుకూలం. గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. శుభవార్త అందుకుంటారు. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జన సంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంతతి విషయాల్లో శుభప్రదం. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు. దూరంలోఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృంద కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీ రంగాల వారు కీలక పదవులు అందుకుంటారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): కొత్త స్నేహాలు చిగురిస్తాయి బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది. ప్రమోషన్లకు అనుకూలం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): బృంద కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

హోరాహోరీగా వెటరన్ క్రీడలు

» ఆకట్టుకున్న వయోధిక క్రీడాకారులు » ముగింపు వేడుకలకు హాజరైన విప్ ఓదెలు » విజేతలకు బహుమతుల ప్రదానం

రామకృష్ణాపూర్, జనవరి5: రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో రెండు రోజుల పాటు హోరాహోరీగా సాగిన వెటరన్ క్రీడలు శుక్రవారం ముగిశాయి. 40 ఏళ్ల వయస్సు నుంచి 90 ఏళ్ల వయస్సు గల స్త్రీ, పురుషులకు వేర్వేరుగా 100మీటర్లు, 200మీటర్లు, 400మీటర్లు, 800మీటర్లు పరుగు పందెం, 5కిలోమీటర్లు విభాగాలతో పాటు, షార్ట్‌పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ తదితర 27 అంశాలతో నిర్వాహకులు పోటీలను నిర్వహించారు. దాదాపు 700 వందలకు పైగా క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా విప్ ఓదెలు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా క్రీడాకారులు పోటీ పడిన తీరు ఆనందాన్ని నింపిందన్నారు.

వెటరన్ క్రీడలకు ప్రభుత్వం నిధులు కేటాయించేలా కృషి చేస్తానని ప్రభుత్వ విప్‌నల్లాల ఓదెలు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నిర్వాహకులు అన్ని విభాగాల్లో గెలిచిన క్రీడాకారులకు గోల్డ్ మెడల్, సిల్వర్, బ్రౌంజ్ మెడల్‌లను అందించి సత్కరించారు. ఈ పోటీలలో వెటరన్ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, నిర్వాహకులు జడ్పీటీసీ కంబగోని సుదర్శన్ గౌడ్, సర్పంచ్ జాడీ శ్రీనివాస్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాండ్ల సమ్మయ్య, నిర్వాహకులు బోయినపల్లి నర్సింగరావు, బైరమల్ల మొగిలయ్య, కే.సురేందర్ రావు, పలిగిరి కనకరాజు,కుమ్మం సురేందర్, జీలకర మహేష్, కీడా సంఘాల బాధ్యులు రాజేశ్వర రావు, రాజబద్రి, రఘునాథ్ రెడ్డి, కట్ట ఈశ్వర చారీ, పీఈటీలు బెల్లం శ్రీనివాస్, మామిడాల సంతోష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



డిస్కస్ త్రో విసురుతున్న క్రీడాకారిణి

పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది...
దేవేందర్ సింగ్, రైల్వే బుకింగ్ క్లర్క్



వెటరన్ అథ్లెటిక్ పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది. క్రీడాకారుల కోటాలో ఉద్యోగం పొందా. ఇప్పటివరకు ఐదు సార్లు జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించా. రామకృష్ణాపూర్‌లో నిర్వహిస్తున్న పోటీల్లో హైమర్ త్రోలో పాల్గొన్నా. ఇక్కడ పోటీలు సంతృప్తికరంగా సాగాయి.

బంగారు పతకాలు సాధించడమే లక్ష్యం
కడారి ఐలయ్య



రాష్ట్ర స్థాయి పోటీల్లో కొంత కాలంగా పాల్గొంటున్నాను. లాంగ్ జంప్, షార్ట్ ఫుట్, జావలీన్ త్రోలో ఇప్పటివరకు 17గోల్డ్ మెడల్స్ సాధించాను. ఇక్కడ జరిగే పోటీల్లో చాలా ఉత్సాహంగా పాల్గొన్నా. ఈ పోటీల్లో పాల్గొనడం మంచి అనుభూతిని మిగిల్చింది.

'100శాతం డిజిటల్ అక్షరాస్యతను సాధించాలి'

తాండూర్, జనవరి 5: గ్రామీణ ప్రాంతాల్లో 100 శాతం డిజిటల్ అక్షరాస్యతను సాధించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత సహకరించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. శుక్రవారం తాండూర్ మండల కేంద్రంలోని విద్యాభారతి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్ శిక్షణా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా బెల్లంపల్లి నియోజకవర్గంలో రెండు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలో 500మంది డిజిటల్ సాక్షరత సాధిస్తే స్వయంగా మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అర్హత పత్రాలను అందిస్తామన్నారు. డిజిటల్ తెలంగాణలో భాగంగా ఐటి శాఖ మంత్రి కేటీఆర్ ఇంటింటికీ తాగునీటి మాదిరిగానే ఇంటర్నెట్ సేవలను అందించేందుకు కృషి చేస్తున్నారు. ప్రస్తుత సమాజంలో ఎంత చదువుకున్నా టెక్నాలజీ పరంగా అంతర్జాల సేవల్లో ప్రావీణ్యం కలిగి ఉంటేనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. మొదటి నుండి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అన్ని రంగాల్లో వెనుకబడిందనే ఉద్దేశ్యం ఉండేదన్నారు. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితులను అధిగమించి ప్రతి ఒక్కరూ డిజిటల్ సాక్షరత సాధించి ముందంజలో నిలవాలని సూచించారు. అనంతరం టాస్క్ రీజనల్ కోఆర్డినేటర్ బాలుప్రవరాఖ్య, ప్రోగ్రామ్ మేనేజర్ సునీల్‌లు మాట్లాడుతూ ఉన్నచోటు నుండే ఆన్‌లైన్ సేవల ద్వారా సేవలను వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం మీసేవల ద్వారా 660 సర్వీసులు అందుతున్నాయన్నారు. 14 నుండి 60సంవత్సరాలలోపు వయసు కలిగిన డిజిటల్ నిరక్షరాస్యులు ఆధార్ నెంబర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని శిక్షణను పొందొచ్చన్నారు. పంచాయతీల సర్పంచ్‌లు ఖచ్చితంగా గ్రామంలోని 500 మంది పిల్లలను ఇంటికొకరి చొప్పున ఎంపిక చేసి శిక్షణనిప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాభారతి విద్యా సంస్థల వ్యవస్థాపకులు సురభి ఆగమరావు, కరెస్పాండెంట్ ఎస్.శరత్‌కుమార్, జెడ్పిటిసి మంగపతి సురేష్‌బాబు, తాండూర్ సర్పంచ్ పిట్ట పరమేశ్వరి, వైస్ ఎంపిపి దుర్గం మంగ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింగం, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దత్తాత్రేయరావు ఉన్నారు.

భూ కబ్జాను నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

మాజీ మంత్రికి విప్ సవాల్

మందమర్రి రూరల్, జనవరి5: నియోజకవర్గంలో ఎక్కడైనా గుంట భూమి కబ్జా చేసినట్లు నిరూపిస్తే రాజకీయాల్లో నుంచి తప్పుకోడానికి సిద్ధమని మాజీ మంత్రి బోడ జనార్ధన్‌కు విప్ ఓదెలు సవాల్ విసిరారు. ఒకవేళ నిరూపించకపోతే నీవు రాజకీయం నుంచి తప్పుకుంటావా అని బోడను ప్రశ్నించారు. శుక్రవారం విప్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మందమర్రిలో లేనిపోని గొడవలు సృష్టించేందుకు తనపై ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా తాను కోట్ల అభివృద్ధి పనులు చేపట్టానని తెలిపారు. అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్దంగా ఉన్నామన్నారు. లేని పోని ఆరోపణలు చేస్తే సహించేదిలేదన్నారు. సమావేశంలో టీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు తిరుపతిరెడ్డి, సమ్మయ్య పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ చేపట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం'

మంచిర్యాల క్రైం, జనవరి5: ఎస్సీ వర్గీకరణ చేపట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఎంఆర్‌పీఎస్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి మంత్రి మల్లేష్ విమర్శించారు. వెంటనే బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఆ పార్టీ జిల్లా కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్ కోసం పోరాడుతున్న నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తానని ఇచ్చిన హామీని పూర్తిగా విస్మరించారన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ పార్లమెంట్‌కు వెళ్లి బిల్లు అమలయ్యేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే మందకృష్ణ మాదిగను విడుదల చేసి అక్రమ కేసులను ఎత్తివేయాలన్నారు.కార్యక్రమంలో దశరథం, శ్రీనివాస్, బానయ్య, దాసరి నిర్మల, సల్లం అనంత, మహాలక్ష్మి, చిప్పకుర్తి మల్లేష్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తాం

» ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే సతీష్, కోవలక్ష్మి



భగీరథ నీటిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోవలక్ష్మి

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి5: మిషన్ భగీరథ కింద ప్రతి ఇంటికీ తాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్, ఎమ్మెల్యే కోవలక్ష్మిలు అన్నారు. శుక్రవారం మండలంలోని కంచరిగూడ, జెండాగూడ, అంకుశాపూర్ గ్రామాల్లో ట్రయల్‌రన్ ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ చివరి నాటికి ప్రతి ఇంటికి మంచినీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను దశల వారిగా నేరవేరుస్తున్నట్లు వారు పేర్కొన్నారు. గతంలో ముఖ్యమంత్రి డిసెంబర్ చివరి నాటికి తాగునీరు అందిస్తామని ఇచ్చినహామీ మేరకు నెరవేరుస్తున్నట్లు వారు తెలిపారు. ప్రస్తుతం మూడు గ్రామాలకు తాగునీరు ట్రయల్‌రన్ చేపట్టామన్నారు. 15 రోజుల్లోగా అన్ని గ్రామాలకు ట్రయల్ రన్ నిర్వహించి తాగునీరు అందిస్తామన్నారు. ఎమ్మెల్సీ పురాణం సతీష్, ఎమ్మెల్యే కోవలక్ష్మిలు ఆయా గ్రామాల్లో లాంఛనంగా ట్రయల్ రన్ ప్రారంభించి నీటి సరఫరా తీరు తెన్నులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపీపీ తారాబాయి, మార్కెట్ కమీటి ఛైర్మన్ గంధం శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ శంకరమ్మ, సింగిల్ విండో ఛైర్మన్ అలీబీన్ అహ్మద్, ఈఈ వెంకటరమణ, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మహమూద్, నాయకులు అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచంలో ఎత్తయిన జలపాతం?

భూమి - ఆవరణాలు

1. 1492లో భారతదేశానికి చేరాలని బయలు దేరిన కొలంబస్‌ది ఏ దేశం?
ఎ) స్పెయిన్ బి) పోర్చుగల్
సి) ఇంగ్లండ్ డి) ఇటలీ

2. ఐరోపా నుంచి పశ్చిమ దిశగా బయలుదేరిన కొలంబస్ ఏ దీవులకు చేరుకున్నాడు?
ఎ) ఇండోనేషియా బి) ఫిలిప్పీన్స్
సి) కరేబియన్ డి) జపాన్

3. భూమి ఎటువైపు భ్రమణం చేస్తుంది?
ఎ) పడమర నుంచి తూర్పునకు
బి) తూర్పు నుంచి పడమరకు
సి) ఉత్తరం నుంచి పశ్చిమానికి
డి) దక్షిణం నుంచి ఉత్తరానికి

4. ఉత్తర, దక్షిణ ధృవాల ద్వారా భూమి మధ్యగా గీసిన ఊహా రేఖను ఏమంటారు?
ఎ) కక్ష్య బి) అక్షం
సి) భూ నాభి డి) భూమధ్య రేఖ

5. 180^0 తూర్పు, పశ్చిమ రేఖాంశానికి మరోపేరు?
ఎ) గ్రీనిచ్ రేఖాంశం బి) 0^0 రేఖాంశం
సి) అంతర్జాతీయ దినరేఖ డి) భూమధ్య రేఖ

6. వీటిలో భూమిని సమాన అర్ధగోళాలు చేసేది?
ఎ) గ్రీనిచ్ రేఖ బి) భూమధ్య రేఖ
సి) అంతర్జాతీయ దిన రేఖ డి) 0^0 రేఖాంశం

7. 'లాటిట్యూడో' అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
ఎ) లాటిన్ బి) గ్రీక్
సి) రోమన్ డి) అరబిక్

8. లాటిట్యూడ్ అంటే అర్థం?
ఎ) పొడవు బి) నిలువు
సి) దూరం డి) వెడల్పు

9. Hemisphereలో Hemi అంటే అర్థం?
ఎ) అక్షాంశం బి) రేఖాంశం
సి) సగభాగం డి) పావు భాగం

10. అక్షాంశాల్లో పొడవు అనే పదానికి సమాన అర్థం ఇచ్చే పదం?
ఎ) లాటిట్యూడ్ బి) లాటిట్యూడో
సి) లాంగిట్యూడ్ డి) మెరిడియన్

11. వీటిలో రేఖాంశాలకు సంబంధించి సరికానిది?
ఎ) ఇవి పూర్తి వృత్తాలు కావు
బి) ప్రతి రేఖాంశం ప్రతి అక్షాంశాన్ని ఛేదిస్తుంది
సి) మొత్తం రేఖాంశాలు 180
డి) లండన్ లోని గ్రీన్ విచ్ రేఖాంశాన్ని 0^0 రేఖాంశం అంటారు

12. వీటిలో అక్షాంశాలకు సంబంధించి సరికానిది?
ఎ) ఇవి సమాంతర వృత్తాలు
బి) ధృవాల వైపునకు వెళ్తున్న కొద్దీ చిన్నవిగా అవుతాయి
సి) వీటి సంఖ్య 180
డి) భూమధ్య రేఖకు ఉత్తర ధృవానికి మధ్య భాగాన్ని దక్షిణార్ధగోళం అంటారు

13. యాంటి మెరిడియన్ అంటే?
ఎ) 180^0 రేఖాంశం బి) 90^0 అక్షాంశం
సి) 60^0 అక్షాంశం డి) 0^0 రేఖాంశం

14. భూమి ఒక డిగ్రీ మేర కదలడానికి ఎంత సమయం పడుతుంది?
ఎ) 15 ని. బి) 30ని. సి) 1ని. డి) 4ని

15. మధ్యాహ్న రేఖలు అని వేటిని అంటారు?
ఎ) అక్షాంశాలు బి) రేఖాంశాలు
సి) ఆయన రేఖలు డి) ధృవాలు

16. గ్రీనిచ్ కంటే భారత కాలమానం?
ఎ) 5.30 గం. ముందు బి) 5.30 గంట వెనక
సి) 3.30గం. ముందు డి) 3.30 గంట వెనక

17. సముద్ర ప్రవాహాలు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి ప్రవహించడాన్ని ఏమంటారు?
ఎ) పోటు పాటులు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) పైవేవీ కావు

18. సముద్ర ఉపరితల నీటి మట్టం హెచ్చు, తగ్గులను ఏమంటారు?
ఎ) పోటు పాటు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) అలలు

19. సముద్రంలో నీటి మట్టం ప్రతి రోజూ పెరగడాన్ని, తగ్గడాన్ని ఏమంటారు?
ఎ) పోటు పాటు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) అలలు

20. 'లితో' అంటే గ్రీక్ భాషలో అర్థం?
ఎ) బంతి బి) రాయి సి) నీరు డి) ఆవిరి

21. 'అట్మాస్ఫియర్'లో అట్మాస్ అనే గ్రీక్ పదానికి అర్థం?
ఎ) ప్రాణ వాయువు బి) నత్రజని
సి) జీవం డి) నీటి ఆవిరి


22. మధ్యధరా సముద్ర ద్వీప స్తంభం అని ఏ అగ్ని పర్వతాన్ని అంటారు?
ఎ) మౌంట్ పీలే బి) ఫుజియమా
సి) స్ట్రాంబోలి డి) ఏదీ కాదు

23. 'కిలిమంజారో' అగ్ని పర్వతం ఏ దేశంలో ఉంది?
ఎ) జపాన్ బి) ఇటలీ
సి) ఈక్వెడార్ డి) టాంజానియా

24. వీటిలో భారతదేశంలోని అగ్ని పర్వతం?
ఎ) నార్కొండం బి) మౌంట్ వెసువియస్
సి) మాయన్ డి) కోటోపాక్సి

టిఆర్‌టి - 2017

సోషల్ స్టడీస్ కంటెంట్



25. సజీవంగా ఉన్న 3/4వ వంతు అగ్ని పర్వతాలు ఏ మహా సముద్ర అంచున ఉన్నాయి?
ఎ) హిందూ బి) అట్లాంటిక్
సి) ఆర్కిటిక్ డి) పసిఫిక్

26. ఉష్ణోగ్రతల్లో మార్పుల వల్ల శిలలు బలహీనమై, పగిలిపోయే ప్రక్రియను ఏమంటారు?
ఎ) క్రమక్షయం బి) రవాణా
సి) శిలాశైథిల్యం డి) నిక్షేపణ

27. గాలి, నీటి శక్తుల కారణంగా భూమి ఉపరితలంపై పొరలు కొట్టుకుపోవడాన్ని ఏమంటారు?
ఎ) క్రమక్షయం బి) రవాణా
సి) శిలా శైథిల్యం డి) నిక్షేపణ

28. కొలొరాడో నది ప్రత్యేకత?
ఎ) యూరప్‌లో అతి పెద్దనది
బి) అతిపెద్ద జలపాతాన్ని కలిగి ఉంది
సి) అతి పెద్ద అగాధ ధరిని కలిగి ఉంది
డి) ఎడారి ప్రాంతంలో ప్రవహించేది

29. గోదావరి నదిపై బైసన్ గార్జ్ ఎక్కడుంది?
ఎ) రాజమండ్రి బి) పాపికొండలు
సి) బాసర డి) కందకుర్తి

30. నదులు V ఆకారం లోయను ఎక్కడ ఏర్పాటు చేస్తాయి?
ఎ) పర్వత ప్రాంతాల్లో బి) మైదాన ప్రాంతాల్లో
సి) సముద్ర తీరాల్లో డి) పైవేవీ కావు

31. ప్రపంచంలో ఎత్తయిన జలపాతం?
ఎ) నయాగరా బి) ఎంజెల్
సి) టుగెలా డి) జోగ్

32. ఎంజెల్ జలపాతం ఏ నదిపై ఉంది?
ఎ) చురుణ్ బి) అమెజాన్
సి) ఓల్గా డి) నైలు

33. భారతదేశంలో ఎత్తయిన జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
ఎ) మహానది బి) దామోదర్
సి) శబర్మతి డి) శరావతి

34. వీటిలో ప్రపంచంలో అతిపెద్ద డెల్టాను కలిగి ఉన్న నది?
ఎ) గంగా బి) సింధూ
సి) గోదావరి డి) కృష్ణా

35. U ఆకారపు లోయలను ఏర్పాటు చేసేవి?
ఎ) నదులు బి) సముద్రాలు
సి) గాలులు డి) హిమానీ నదాలు

36. ట్రోపో ఆవరణం సగటు ఎత్తు ఎన్ని కి.మీ.?
ఎ) 8 బి) 10 సి) 13) డి) 18

37. ట్రోపో ఆవరణం ఎత్తు ఎక్కువగా ఎక్కడ ఉంటుంది?
ఎ) భూమధ్య రేఖ బి) ధృవాలు
సి) ఆయన రేఖలు డి) పైవన్నీ

38. నీటి బిందువులు, బాష్పీభవనం, అవపాతం ఏ పొరలో కనిపిస్తాయి?
ఎ) ట్రోపో బి) స్ట్రాటో సి) థర్మో డి) మిసో

39. అన్నిటి కంటే పైన ఉండే ఆవరణం?
ఎ) స్ట్రాటో బి) మిసో సి) థర్మో డి) ఎక్సో

40. ఓజోన్ పొర ఏ ఆవరణంలో ఉంటుంది?
ఎ) ట్రోపో బి) స్ట్రాటో సి) థర్మో డి) మిసో

41. అయానో ఆవరణం అని దేనికి పేరు?
ఎ) మిసో బి) థర్మో సి) ఎక్సో డి) స్ట్రాటో

42. వీటిలో ఎత్తుకు వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గే ఆవరణం?
ఎ) స్ట్రాటో బి) మిసో సి) థర్మో డి) ట్రోపో

43. 'సాధారణ క్షీణతక్రమం' అంటే?
ఎ) పైకి వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గడం
బి) వాతావరణ పీడనం క్రమంగా క్షీణించడం
సి) గాలిలో నీటి ఆవిరి శాతం తగ్గడం
డి) ఉష్ణోగ్రలు వేగంగా తగ్గడం

44. వీటిలో సమశీతోష్ణ మండలాల్లో వీచే పవనాలు?
ఎ) వ్యాపార పవనలు బి) పశ్చిమ పవనాలు
సి) ధృవ పవనాలు డి) ఆగ్నేయ పవనాలు

45. 'మౌసమ్' అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
ఎ) హిందీ బి) గ్రీక్ సి) అరబిక్ డి) రోమన్

46. 'చినూడ్' అనే పదానికి అర్థం?
ఎ) భారీ వర్షం బి) మంచును తినేది
సి) మంచు తుపాను డి) వడగాలులు

47. ఆల్ప్సు పర్వతాల మీదుగా వీచే ఉష్ణ పవనం?
ఎ) చినూక్ బి) ఫోన్ సి) లూ డి) ప్యూనా

48. భారతదేశంలో మే-జూన్ నెలల్లో వీచే పవనాలు?
ఎ) పాంపెరొ బి) ప్యూనా సి) చినూక్ డి) లూ

49. బాగా ఎత్తులో ఉన్న మేఘాలను ఏమని పిలుస్తారు?
ఎ) సిర్రస్ బి) క్యుములస్
సి) నింబస్ డి) స్ట్రాటస్

50. ఒరోజెనిక్ వర్షపాతం అని దేనిని అంటారు?
ఎ) సంవాహన వర్షపాతం బి) పర్వతీయ వర్షపాతం
సి) చక్రవాత వర్షపాతం డి) పైవేవీ కావు

51. సైక్లోన్ అనే ఇంగ్లీష్ పదానికి మూలమైన గ్రీక్ పదం 'కైక్లోస్' అంటే అర్థం?
ఎ) తుఫాను
బి) చక్రీయ వర్షపాతం
సి) తిరుగుతున్న
డి) భారీ వర్షం



నూతిపల్లి బాలరాజ్
స్కూల్ అసిస్టెంట్

52. వాతావరణంలో అదృశ్యంగా ఉన్న నీటి ఆవిరిని ఏమంటారు?
ఎ) ద్రవీభవనం
బి) భాష్పీభవనం
సి) ఆర్ద్రత
డి) అవపాతం

53. అవపాతం ఏ రూపంలో ఉంటుంది?
ఎ) వర్షం బి) మంచు
సి) తుషారం, వడగండ్లు డి) పైవన్నీ

54. గాలి వేగాన్ని కొలిచే పరికరం?
ఎ) హైగ్రో మీటర్ బి) అనిమో మీటర్
సి) స్పీడో మీటర్ డి) భారమితి

55. ఆక్స్‌భౌ సరస్సులు వేటి ద్వారా ఏర్పడతాయి?
ఎ) గాలి ప్రవాహాలు బి) క్రమక్షయం
సి) నదీ ప్రవాహాలు డి) సముద్ర ప్రవాహాలు

56. జెట్ విమానాలు ఎగరడానికి అనుకూలమైన పొర?
ఎ) ట్రోపో ఆవరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) మిసో ఆవరణం డి) థర్మో ఆవరణం

57. పశువులకిచ్చే ఔషధాల్లో డైక్లోఫినాక్‌ను వాడటం వల్ల అంతరించే స్థితికి చేరిన జాతి?
ఎ) పిచుకలు బి) రాబందులు
సి) చిరుతలు డి) పైవన్నీ

58. క్యోటో ప్రోటోకాల్ తీర్మానం చేసిన సంవత్సరం?
ఎ) 1995 బి) 1997 సి) 2000 డి) 2002

59. క్యోటో ప్రోటోకాల్ ప్రకారం హరిత గృహ వాయువును ఎంత శాతం కంటే తక్కువ చేయాలని తీర్మానించారు?
ఎ) 2 బి) 3.7 సి) 5.2 డి) 6.4

60. ఏ గడ్డి భూములను యురేషియాలో 'స్టెప్పీలు' అంటారు?
ఎ) ఉష్ణమండల బి) సమశీతోష్ణ మండల
సి) టండ్రా డి) పైవేవీ కావు

Answers

1) డి	13) ఎ	25)డి	37) ఎ	49) ఎ
2) సి	14) డి	26)సి	38) ఎ	50) బి
3) ఎ	15) బి	27)ఎ	39) డి	51) సి
4) బి	16) ఎ	28)సి	40) బి	52) సి
5) సి	17) బి	29)బి	41) బి	53) డి
6) బి	18) సి	30)ఎ	42) డి	54) బి
7) ఎ	19) ఎ	31) బి	43) ఎ	55) సి
8) డి	20) బి	32) ఎ	44) బి	56) బి
9) సి	21) డి	33) డి	45) సి	57) బి
10)సి	22) సి	34) ఎ	46) బి	58) బి
11) సి	23) డి	35) డి	47) బి	59) సి
12) డి	24) ఎ	36) సి	48) డి	60) బి

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650
జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు.

విభాగాలు: మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్పచర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్ ....

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ **చివరి తేదీ:** 2018 జనవరి 31

ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084

చిరునామా: Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075 **వెబ్‌సైట్:** www.ccrtindia.gov.in

ఫెలోషిప్స్

ఎన్ఐటి రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జూనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

జూనియర్ రీసెర్చ్ ఫెలో: 01

అర్హత: ఎంటెక్/ఎంఇ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్)

ఫెలోషిప్: మొదటి రెండు సంవత్సరాలు రూ.25,000. చివరి సంవత్సరం రూ.28,000.

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 10

చిరునామా:
Asst. Registrar, SRICCE,
National Institute of Technology,
Rourkela–769 008

వెబ్‌సైట్:
http://nitrkl.ac.in/OldWebsite/Jobs_Tenders/5ProjectFellowships/Default.aspx

SSC CGL TIER-II *MODEL PAPER*

ENGLISH LANGUAGE AND COMPREHENSION

Directions (1-20): The first and the last parts of the sentence are numbered 1 & 6. The rest of the sentence is split into four parts and named R Q, R, and S. These four parts are not given in their proper order. Read the sentence and find out which of the four combinations is correct. Then find the correct answer and indicate it in the Answer Sheet.

1. 1. Today, the earth has many satellites besides the moon.
P. But the pull of the earth keeps them from doing so.
Q. The artificial satellites do not fall because they are going too fast to do so.
R. They are the artificial satellites made by man and very much smaller than the moon.
S. As they speed along, they tend to go straight off into space.
6. As a result, they travel in an orbit round the earth,
(A) QPSR (B) PRQS (C) SPQR (D) RQSP

2. 1. Love is one of the earliest of human passions.
P. It is also one of the sweetest.
Q. Love should be directed towards a worthy object.
R. But, like all strong passions it may, if not well regulated and controlled, lead us into misery.
S. Or it will prove in the end a source of bitterness.
6. Love, moreover, looks forward to reciprocation,
(A) RQPS (B) PRQS (C) PQSR (D) QRPS

3. 1. A rocket, burns a fuel that makes a great deal of gas at the back of the rocket.
P. Ordinary fuel will burn only in air, because it needs the oxygen in the air.
Q. A rocket can, therefore, travel outside the atmosphere in space where there is no air.
R. This gas pushes against the rocket and sends it forward.
S. However, rocket fuels have their oxygen in them and so they burn without air.
6. In fact, it will travel faster in space than in the air because the friction of the air is not there to slow it down.
(A) QSRP (B) RPSQ (C) SQRP (D) PRQS

4. 1. Some of the other patrons are even more of a problem than the theatre itself.
P.They make noises and create disturbances at their seats.
Q. Some act as if they were at home in their own living room watching the TV set.
R. People are often messy, so that you're constantly aware of all the food they're eating.
S. Many people in the theatre often show themselves to be inconsiderate.
6. People are also always moving around near you,creat ing a disturbance and interrupting your enjoyment of the movie.
(A) SPQR (B) PSRP (C) QRSP (D) RSQP

5. 1. A friend's rudeness is much more damaging than a stranger's.
P. You feel hurt instead of angry.
Q. You feel that you're being taken for granted
R. When a friend says sharply. "I don't have time to talk to you now."
S. When a friend shows up late for lunch or a shopping trip, with no good reason.
6. Friends, after all, are supposed to make up for the thoughtless cruel ties of strangers.
(A) RPSQ (B) PRSQ (C) SPQR (D) QSPR

6. 1. Even though
P. the movie 'Avatar'
Q. at the Box Office
R. is doing wonders
S. some depict the movie as
6. being racist.
(A) SRPQ (B) PRQS (C) QSPR (D) RSPQ

7. 1. The dollar has been
P. and markets
Q. weak for months
R. have been fretting
S. over a host of
6. potential economic worries.
(A) PQRS (B) SRPQ (C) QRPS (D) QPRS

8. 1. Miffed over the issue
P. of not being given
Q. Chetan Bhagat continues
R. to spew anger
S. credit for the film '3 Idiots'
6. through his blog.
(A) RSPQ (B) PSQR (C) SPQR (D) SRPQ

9. 1. The developer of
P. leading real estate
Q. one of the
R. is Emma properties
S. the Burj Dubai project
6. developers in Dubai.
(A) PQSR (B) QSRP (C) SRQP (D) PSRQ

10. 1. The agencies shall submit the bid documents
P. their technical bid
Q. along with definite
R. documentary proof of
S. eligibility criteria in
6. as clearly mentioned.
(A) QRSP (B) QPRS (C) SRPQ (D) PQSR

11. 1. The Indian hockey players
P. have refused
Q. the training camp
R. to attend
S. and have gone
6. on an indefinite strike.
(A) QPSR (B) SRPQ (C) PQRS (D) PRQS

12. 1. Though things are
P. slowly fading away
Q. looking a little brighter
R. and recession is
S. the job market still remains
6. a little volatile.
(A) SRPQ (B) QRPS (C) SPQR (D) PQSR

13. 1. Inherited $ 3000 but it was not sufficient to start a zoo.
P. I discovered that most dealers would cram twenty creatures into a cage.
Q. So I decided to become an animal collector for zoos.
R. If they survived, they increased the price of the survivors.
S. But it proved to be a short lived career.
6. My cages were spacious and the animals well looked after: so I lost all my money.
(A) SQPR (B) QPSR (C) QSPR (D) PQSR

14. 1. It was not the sort of prize one could carry home at short notice.
P. However, they could make an exception in my case.
Q. He pointed at a notice that winners had to remove their prizes immediately.
R. They agreed to keep the engine at the grounds for a few days.
S. So I asked the showman if he could help me to transport it.
6. Then I would have to make my own arrangements to take it out.
(A) RSQP (B) SQPR (C) PRSQ (D) QSRP

15. 1. One day at school, Newton was kicked by a bigger boy from a higher class.
P. He also decided to beat him at lessons, and this made him study harder.
Q. So he turned on the bigger boy and gave him a good beating.
R. The kicking made Newton very angry.
S. After that he improved in his studies.
6. Perhaps the big boy who kicked Newton did a service to the world.
(A) QRSP (B) SPRQ (C) RSPQ (D) RQPS

16. 1. Newton's head was so full of ideas that he was often quite lost in his thoughts.
P. For a long time his guests waited for him to return.
Q. Soon the wine, the dinner and the guests were all forgotten.
R. Once, when he was entertaining some guests, he went out of the room to fetch some wine.
S. On his way to the wine cellar he passed his work table.
6. They searched and found him hard at work in his study.
(A) SQRP (B) RSQP (C) QPSR (D) PSRQ

17. 1. Socrates
P. never to make
Q. a great Greek Philosopher
R. and had resolved
S. tried hard to control himself
6. a show of his temper.
(A) SRPQ (B) QSRP (C) QSPR (D) PQRS

18. 1. Most editors
P. set aside pages or columns
Q. of magazines and newspapers
R. on events of the day
S. for letters of comment
6. or on articles in the publication.
(A) PQRS (B) QPSR (C) QPRS (D) RPQS

19. 1. Life was
P. had a way of leaving
Q. interests that Ross
R. the work for his examinations
S. so full of other
6. to the last minute.
(A) PRQS (B) SQPR (C) RQSP (D) SRQP

20. 1. My aunt and mother
P. to buy sweet-sour candies
Q. just to get
R. give us money
S. rid of us
6. in the afternoon.
(A) PQRS (B) RPQS (C) QRPS (D) SRPQ

Directions (21-40): Find out which part of a sentence has an error and blacken the oval (⬬) corresponding to the appropriate letter (A, B, C). If a sentence is free from error, blacken the oval corresponding to (D) in the Answer Sheet.

21. Not only most of the popular tele-serials in India are illogical (A) / in their story line (B) / but also crude in their presentation. (C) / No error (D).
22. I am trying to convince my brother (A) / for the last two days to come (B) / and live with me till father's anger cools down. (C) / No error (D).
23. It is a pity that a son (A) / born from very good parents (B) / should live a life of misery and deprivation of the worst order. (C) / No error (D).
24. I would have asked my friend (A) / to leave my house at once(B) / if my father would not have been at home and awake. (C) / No error (D).
25. My friends Rishi and Sohan (A) / are very industrious and sincere (B) / but I like the latter most. (C) / No error (D).
26. At night, a galaxy of stars are seen in the sky (A) / but in the light of the sun (B) / we are unable to see them. (C) / No error (D).
27. Nothing but books were set on fire in the building (A)/and other things (B) / remained intact. (C)/No error (D).
28. Cannot you see that the gentry (A) / is objecting to loud music ? (B) / You cannot play loud music here. (C) / No error (D).
29. Sir, your responsibilities includes (A) / working with the editors on all aspects (B) / of the editorial process. (C) / No error (D).
30. Please never insist to go out alone (A) / or I will have to (B) /lock you in the room. (C) /No error (D).
31. Reformatory measures adopted by the government (A)/ indicate that 1991 marked (B) / the end of an era. (C) / No error (D).
32. While grouping the words (A) / care have been taken to include the role (B) /that grammar plays in a language. (C) / No error (D).
33. Between the years 2000 from 2003 (A) /I worked as (B)/ the centre head of a small institute. (C)/No error (D).
34. She dare not to go out in a dark night, (A) / because she is a very (B) / timid kind of creature. (C)/No error (D).
35. Distrust seems to be a factor (A) / borne out of (B) / prevailing circumstances. (C) / No error (D).
36. America is neither in favour of arms race (A) / or in favour of (B) / simple nuclear disarmament. (C) / No error (D)
37. Naturalisation is the (A) / process by which (B) / a immigrant becomes a citizen of his new country. (C) / No error (D).
38. A high fat diet not only increases the risks (A) / of heart ailments (B) / however also that of other disorders. (C) / No error (D).
39. When two vowel sounds occurs in direct succession, (A) / the transition between them (B) / is often difficult to make.(C) / No error (D).
40. The perquisites was paid to (A) / avoid the impasse altogether, (B) /and to facilitate smooth functioning of the organization. (C) / No error(D).

KEY						
1. D	6. B	11. D	17. B	23. B	29. A	35. B
2. B	7. D	12. B	18. B	24. C	30. A	36. B
3. B	8. B	13. C	19. B	25. C	31. B	37. C
4. C	9. C	14. B	20. B	26. A	32. B	38. C
5. A	10. A	15. D	21. A	27. A	33. A	39. A
		16. B	22. A	28. *	34. A	40. A

(*): 'are' in place of 'is' as genttry is plural noun. Change 'cannot' into 'can't'

పై ప్రశ్నపత్రాన్ని 'నంద్యాల అకాడమి' నిపుణుల బృందం రూపొందించింది.

(మిగతా రేపటి పేజీలో)

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు


అడ్మిషన్స్

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.

వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించివారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16

చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16

వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

పాఠశాలను పరిశీలించిన రాష్ట్రస్థాయి బృందం

కోటపల్లి, జనవరి5: కోటపల్లిలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను శుక్రవారం రాష్ట్రస్థాయి బృందం సభ్యులు పరిశీలించారు. నిరంతర సమగ్ర మూల్యాంకనం విద్యార్థుల సామర్థ్యం, మధ్యాహ్న భోజన పథకం, బోధన స్థాయి, బ్యాగుల బరువు, తదితర అంశాలపై బృందం సభ్యులు వామన మూర్తి, దత్త కుమారు రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, గుణాత్మక విద్యను అందించేందుకు చేపట్టిన కార్యక్రమాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ బెజ్జంకి జగన్, ప్రత్యేక అధికారిణి హరితతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి

- పట్టణ మహిళా సమాఖ్య సేవలు ప్రశంసనీయం
- ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు

మందమర్రి: మహిళా సాధికారత, ఆర్థిక ప్రగతికి టీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు స్పష్టం చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టణ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఫ్రీడమ్ రిఫైన్డ్ ఆయిల్ క్యాన్లను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ మహిళా సమాఖ్య సంఘాలు వారి గ్రూపుల ఆర్థిక అభివృద్ధికి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో పది లక్షల విలువ చేసే 513 కేజీల 15కేజీల డబ్బాలు, 822 ఐదు లీటర్ల డబాలను కొనుగోలు చేసి, వాటిని తక్కువ ధరకు విక్రయించడం పండుగకు ఆర్థిక వెలుసుబాటు కలిగించడమే అన్నారు. మార్కెట్‌లో 15 కేజీల నూనె డబ్బా రూ. 1,380కి విక్రయిస్తుండగా రూ. 1,350కి, ఐదు లీటర్ల క్యాన్ 470కి బదులు రూ. 450కి మహిళా సమాఖ్య వారు సభ్యులకు, ఇతరులకు విక్రయిస్తున్నారని తెలిపారు. పొదుపుతోపాటు ఆర్థిక ప్రగతికి సమాఖ్య వారు చక్కని మార్గంలో పయనిస్తున్నారన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందుతూ చిన్నా చితకా వ్యాపారాలు చేసుకుంటూ వారి కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉండడంతోపాటు ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారని చెప్పారు. మహిళా సమాఖ్యకు సంబంధించి ఎలాంటి సమస్యలున్నా పరిష్కరించడానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. పెండింగ్‌లో ఉన్న రుణాలు వెంటనే ఇచ్చేలా చర్యలు చేపడతానని చెప్పారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యతో కలిసి వారికి ఆయిల్ క్యాన్లను అందజేశారు. పట్టణ మహిళా సమాఖ్య కార్యాలయంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా సంఘాల సభ్యులు విప్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏకేపీ పీఆర్పీ శ్రీధర్, మున్సిపల్ సిబ్బంది, టీఆర్ఎస్ పట్టణ నాయకులతో పాటు కొంగల తిరుపతిరెడ్డి, జె రవీందర్, తుమ్మ శ్రీశైలం, గట్టు రాజుకుమార్, ఎండీ అబ్బాస్, పి నర్సింగ్, సురేందర్, పోచం పాల్గొన్నారు.


నూనెక్యాన్లను పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు

అవీ ఇవీ..

ప్రభుత్వ భూముల కబ్జా


మాట్లాడుతున్న ఎండీ జాఫర్

మందమర్రి, జనవరి 5 : మండలంలోని క్యాతన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూములను రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేస్తున్నారని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఎండీ జాఫర్ ఆరోపించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కొన్ని రోజులుగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూములను కబ్జా చేసి ప్లాట్లుగా విక్రయిస్తున్నారని చెప్పారు. ఇళ్లులేక పేదలు ఇబ్బందులు పడుతుంటే రియల్టర్లు ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. కబ్జాకు గురైన భూములను స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని కోరారు. లేకుంటే తమ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

త్వరలో ఉచిత వైద్య శిబిరం

మందమర్రి, జనవరి 5: మందమర్రి ఏరియాలోని కోల్‌బెల్ట్ పరిసర ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యానికి సంబంధించి త్వరలోనే ఉచిత మెగా వైద్య వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సింగరేణి యాజమాన్యం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంది. సమీప గ్రామాలైన సారంగపల్లిలో 28న ఈ వైద్య శిబిరం ఉంటుందని తెలిపారు. దీనికి సంబంధించి గ్రామస్థులు ముందస్తుగా వారి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. శిబిరానికి అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు హాజరవుతారని తెలిపారు. ప్రజారోగ్యమే లక్ష్యంగా ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సారంగపల్లి, తుర్కపల్లి ప్రజలు పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

లంబాడాలకు ఎస్టీ ధ్రువీకరణ పత్రాలను నిలిపివేయాలి

నెన్నెల, జనవరి 5 : లంబాడీలకు ఎస్టీ ధ్రువీకరణ, ఏజెన్సీ పత్రాలను రెవెన్యూ అధికారులు ఇవ్వడం నిలిపివేయాలని మన్నెవార్(కోలావార్) సేవా సంఘం నాయకుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం నెన్నెల తహసీల్దార్‌కు ఆ సంఘం నేతలతో కలిసి ఆయన వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో లంబాడీ సామాజిక వర్గానికి చట్టబద్ధత లేదని, వారి ఎస్టీ గుర్తింపు హోదాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రవి, భీమయ్య, మల్లేష్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి బావిపై కంచె ఏర్పాటు

తాండూర్, జనవరి 5: నర్సాపూర్‌లోని మంచినీటి బావిలో చెత్తాచెదారం పడకుండా ఇనుప జాలికంచెను శుక్రవారం మాదారం పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఏర్పాటు చేశారు. కొత్తపల్లి పరిధిలోని నర్సాపూర్‌లో జనమైత్రి నిర్వహించగా గ్రామస్థులు బావిలో చెత్తాచెదారం పడుతోందని పోలీసుల దృష్టికి తీసుకొచ్చారు. పోలీసులు స్పందించి బావిపై కంచె ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో సీఐ జనార్దన్‌రెడ్డి, మాదారం ఎస్సై రాములు, ఏఎస్సై సాగర్, జేపీఓ రాజేందర్ ఉన్నారు.

మున్సిపాలిటీలో స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే

- వార్డుల వారిగా వివరాల సేకరణ


ప్రజలను వివరాలు అడుగుతున్న సభ్యులు

మందమర్రి: స్థానిక మున్సిపాలిటీలో స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే ముమ్మరంగా కొనసాగుతోంది. మందమర్రి మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షణ్‌కు ఎంపికవగా, సర్వే బాధ్యతలను కేంద్రం కార్వే ప్రైవేటు సంస్థకు అప్పగించింది. కాగా ఆ సంస్థ సభ్యులు రెండు రోజులుగా మున్సిపాలిటీలోని వార్డుల వారిగా ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీస్తున్నారు. సక్రమంగా సేవలు అందిస్తున్నారా లేదా అనే విషయాలను మొబైల్‌లో చిత్రీకరిస్తున్నారు. మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైనేజీలతోపాటు చెత్త తొలగింపు, తాగునీరు, తదితర సౌకర్యాలపై నిశితంగా ఆరా తీస్తున్నారు.

మున్సిపల్ అధికారులకు చెప్పకుండానే నేరుగా సంస్థ సభ్యులు ఇంటింటికి వెళ్లి అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు. సెంట్రల్‌మినిస్ట్రీ, అర్బన్‌డెవలప్‌మెంట్ మున్సిపాలిటీ వారు సూచించినట్టు ప్రజలకు సౌకర్యాలు సక్రమంగా అందితే మార్కుల ప్రాతిపదికన మున్సిపాలిటీకి ర్యాంక్‌ను ఇవ్వనున్నారు. మంచి ర్యాంక్ సాధిస్తే మున్సిపాలిటీకి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను మంజూరు చేయనుంది. దేశవ్యాప్తంగా 4,001కి పైగా మున్సిపాలిటీలు స్వచ్ఛ సర్వేక్షణ్ కింద పోటీ పడుతున్నాయి. జిల్లాలో మొదటిసారిగా మందమర్రి మున్సిపాలిటీలో స్వచ్ఛ సర్వేక్షణ్ చెత్త రహిత పట్టణానికి సంబంధించి కార్వే సంస్థ ముందస్తు సర్వే చేపడుతోంది.

క్రికెట్ పోటీలు ప్రారంభం

భీమిని, జనవరి 5 : మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్, పోలీసుల ఆధ్వర్యంలో ఎస్సై కట్కూరి శేఖర్ రెడ్డి, ఇంచార్జి ఎంపీడీఓ రాధాకృష్ణ శుక్రవారం క్రికెట్ పోటీలను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయన్నారు. గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు పోటీల్లో ప్రతిభ చూపి మండలానికి పేరు తీసుకరావాలని కోరారు. పోటీల్లో ప్రతిభ చూపిన వారిని నియోజక వర్గ, జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ సంగర్సు రవీందర్ రావు, ఈజీఎస్ఏపీడీ శంకర్, నిర్వాహకులు పోతురాజుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

మందమర్రి రూరల్, జనవరి 5: పట్టణంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలని తహసీల్దార్ ఇంతియాజ్ అహ్మద్‌కు బీజేపీ నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కొందరు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. 2004లో అప్పటి తహసీల్దార్, గంగారాం హనుమంతు అనే వ్యక్తి నుంచి దొరల బంగ్లా ఏరియాలోని ఆదర్శ పాఠశాల పట్టణ సర్వే నెంబర్ 195లోని రెండున్నర ఎకరాలను ప్రభుత్వ స్థలం అని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆ స్థలాన్ని కొందరు అధికార పార్టీ నాయకులు ఆక్రమించుకున్నారని చెప్పారు. తహసీల్దార్ జోక్యం చేసుకొని ఆ స్థలాన్ని పేదలకు పంచాలని కోరారు. లేకుంటే బీజేపీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తోట మోహన్, నరేష్, మేకల రమేష్, రాంటెంకి దుర్గరాజ్, రాజు, నల్లపు రాలింగు, మార్త కుమారస్వామి, నర్సయ్య, రామయ్య, సురేందర్, తిరుపతి, రవికుమార్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

కోటపల్లి, జనవరి5: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఎంపీడీఓ రవీంద్రనాథ్ సూచించారు. శుక్రవారం మండలంలోని నక్కలపల్లిలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్డి నిర్మించుకోకుంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని చెప్పారు. ఆరు బయట మల, మూత్ర విసర్జన చేయడం వల్ల అనేక వ్యాధులు వ్యాపిస్తాయని తెలిపారు. దీంతో ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందన్నారు. ప్రతి ఇంట్లో కలర్ టీవీ, చేతిలో సెల్‌ఫోన్ ఉండగా మరుగుదొడ్డి వద్దా అని ఆయన ప్రశ్నించారు. మహిళల ఆత్మగౌరవానికి సంబంధించిన మరుగుదొడ్డి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని ఆయన సూచించారు. అనంతరం గ్రామంలో వివిధ సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ మేడ ప్రేమలత ఏపీఓ వెంకటేశ్వర్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనాథ్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.


గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

కార్మికేతరులు విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలి

మందమర్రి రూరల్, జనవరి 5: పట్టణంలోని సింగరేణి కాలనీ సమీపంలో నివసించే కార్మికేతరులు ట్రాన్స్‌కో విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని ఏఈ అన్నం రమేష్ సూచించారు. శుక్రవారం మూడో జోన్‌లోని కటిక దుకాణాల వద్ద వినియోగదారుల నుంచి విద్యుత్‌శాఖ అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ గతంలో ఈ ఏరియాలోని అన్ని గృహాలకు సింగరేణి సంస్థ విద్యుత్‌ను సరఫరా చేసిందన్నారు. ప్రస్తుతం వారికి సింగరేణి విద్యుత్‌ను నిలిపివేసి, ట్రాన్స్‌కో కాలనీల్లో విద్యుత్ లైన్‌లను ఏర్పాటు చేసిందని తెలిపారు. కనెక్షన్ తీసుకోవాలనుకునే వారు గృహ అవసరాల కోసం 2,125 రూపాయలను, వాణిజ్య అవసరాల కోసం రూ. 3,650 కట్టాల్సి ఉందని తెలిపారు. మున్సిపాలిటీ కార్యాలయం నుంచి ఇంటి పన్ను రసీదు ఆధార్‌కార్డు పాస్ ఫొటో, నోటరీని తీసుకొని విద్యుత్ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పోచాలాల్, వాసాల శంకర్ ఎలక్ట్రీషన్, తదితరులు పాల్గొన్నారు.


దరఖాస్తులు స్వీకరిస్తున్న విద్యుత్ అధికారులు

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

తాండూర్, జనవరి 5: పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరిగా వేయించాలని రేచిని పశువైద్యుడు నర్సింహ్మారావు అన్నారు. శుక్రవారం మండలంలోని అచ్చలాపూర్‌లో గాలికుంటు టీకాల వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని 295 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చౌర్ల సత్యనారాయణ, వైద్య సిబ్బంది మోతిరాం, కళ్యాణ్, ప్రశాంత్, రాదిక పాల్గొన్నారు.

'ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి'

రామగిరి, జనవరి5: స్వయంఉపాధి శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ-3 సేవా అధ్యక్షురాలు వసుధా రాజేందర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని రాజాపూర్ గ్రామంలో సింగరేణి సేవా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృత్తి శిక్షణలో నైపుణ్యం పెంచుకునేందుకు సింగరేణి ఎల్లప్పుడు మద్దతుగా నిలుస్తుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి 30 మంది మహిళలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకేషీరవీందర్ శోభావీరారెడ్డి, ఎస్‌వో టూజీఎం పి.శ్రీనివాస్, ప్రాజెక్టు అధికారి వీరాస్వామి పాల్గొన్నారు.

థర్మల్ విద్యుత్ కేంద్రాలకు నిరంతర బొగ్గు సరఫరా

» 90 రోజుల్లో 200 లక్షల టన్నుల ఉత్పత్తి » జీఎంల సమీక్షా సమావేశంలో సీఎండీ శ్రీధర్ దిశానిర్దేశం

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల/గోదావరిఖని, జనవరి5: రాష్ట్ర ప్రభుత్వం జనవరి1 నుంచి వ్యవసాయ రంగానికి, పరిశ్రమలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును నిరంతరాయంగా అందించేందుకు సింగరేణి సంసిద్ధంగా ఉందన్నారు. ఈ మేరకు సింగరేణీయులంతా మరింత కృషి చేయాలని సంస్థ సీఎండీ నడిమెట్ల శ్రీధర్ పిలుపు నిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. డిసెంబర్ నెలతో ముగిసిన 9 నెలల కాలంలో సాధించిన ప్రగతిపై సమీక్షించి మిగిలిన మూడు నెలల్లో రోజుకు 2.10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరిపి నిర్దేశిత వార్షిక లక్ష్యాలను సాధించాలన్నారు.

తద్వారా పెరిగిన రాష్ట్ర విద్యుత్ అవసరాలకు తగినంత బొగ్గు అందించాలని ఆదేశించారు. డిసెంబర్‌తో ముగిసిన 9 నెలల్లో 420 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేశామని, మార్చి మరో 200 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగాలని ఆయన నిర్దేశించారు. అలాగే డిసెంబర్ చివరి నాటికి గత ఏడాదికన్నా 9శాతం వృద్ధితో 467లక్షల టన్నులు రవాణా చేశామని, మిగిలిన మూడు నెలల్లో 193 లక్షల టన్నుల రవాణా జరుపడానికి ప్రణాళికలు అమలు చేయాలని ఆదేశించారు. ఓబీని గత ఏడాది 221.7 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించగా ఈ ఏడాది 28శాతం వృద్ధితో 282.9 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించామని పేర్కొన్నారు. మిగిలిన మూడు నెలల కాలంలో రోజుకు 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించే లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు.

త్వరలో ప్రారంభం కానున్న కొత్త గనులపై ఆయన సంబంధిత ఏరియా జనరల్ మేనేజర్లతో సమీక్షించారు. గనుల ప్రారంభానికి సంసిద్ధంగా ఉండాలని, సంబంధిత పనులను కాలపరిమితికి లోబడి పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఒరిస్సా నైని బొగ్గు గని ప్రారంభానికి సంబంధిచిన ఏర్పాట్లపై జీఎం విజయరావుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో డైరెక్టర్ (పీపీ) బీ భాస్కర్‌రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎస్ చంద్రశేఖర్, డైరెక్టర్ (ఈఅండ్‌ఎం) ఎస్ శంకర్, జీఎం (మార్కెటింగ్) బీ కిషన్ రావు, జీఎం (పీపీ) ఆంథోనిరాజా, జీఎం (సీడీఎస్) కే నాగయ్య, జీఎం (మెటీరియల్ ప్రొక్యూర్‌మెంట్) టీ నాగేశ్వర్‌రావు, జీఎంలు వై రాజేశ్వర్‌రెడ్డి, వైజీకే మూర్తి, టీ వెంకటేశ్వర్‌రావు, సుభాని, నర్సింహరావు, రవిశంకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఎండీ శ్రీధర్

'ఆర్కే-7గనిలో లక్ష్యానికి మించి ఉత్పత్తి సాధించాలి'


కార్మికులకు ఎస్‌ఎల్‌పీ ప్రమోషన్ పత్రాలు అందజేస్తున్న గని మేనేజర్ లింగమూర్తి

శ్రీరాంపూర్, జనవరి 5: శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-7గనికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యసాధనలో 105 శాతం నుంచి 110శాతం ఎక్కువగా సాధించాలని గని మేనేజర్ లింగమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం ఆర్కే-7గని ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మికులకు ఎస్‌ఎల్‌పీ ప్రమోషన్ పత్రాలు అందజేసి మాట్లాడారు. ఈ నెల 4న జరిగిన డైరెక్టర్ల సమావేశంలో ఆర్కే-7గనికి సంబంధించిన విషయాలు, ఎస్‌డీఎల్ యంత్రాల సామర్థ్యం పెంపు, ఉత్పత్తి పెంపుదల తదితర విషయాలపై చర్చించడం జరిగిందన్నారు. ప్రమోషన్ పత్రాలు పొందిన కార్మికులు మరింత ఉత్సాహంతో సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను అధికమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్లు సంపత్, వెంకటేష్, ఫిట్ ఇంజనీర్లు రవీంద్ర, రామకృష్ణ, వెంటిలేషన్ అధికారి జగదీశ్వర్‌రావు, సర్వే అధికారి రాజేశ్వర్‌రావు, సంక్షేమాధికారి శివకుమార్, అసిస్టెంట్ ఫిట్ కాఆర్యదర్శి నాగయ్య పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల విధుల బహిష్కరణ

» కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్

శ్రీరాంపూర్, జనవరి5: కనీస వేతనాలు చెల్లించాలని శ్రీరాంపూర్‌లోని సింగరేణి ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు వద్ద గల సహాయ్ మెటల్స్, మెటీరియల్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు శుక్రవారం విధులు బహిష్కరించారు. రెండు సంవత్సరాలుగా కార్మికులకు జీతాలు సక్రమంగా చెల్లించకుండా జాప్యం చేస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ ఆగస్టు నుంచి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పెరిగిన వేతనాలు, బకాయిలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ యాజమాన్యం నిరాకరిస్తోందని పేర్కొన్నారు. స్కిల్డ్ కార్మికులకు దినసరి వేతనం రూ.506, సెమిస్కిల్డ్ కార్మికులకు రనూ.420 వేతనాలు చెల్లించాల్సి ఉండగా నిబంధనలు అమలు చేయడం లేదన్నారు. దినసరి వేతనం రూ.369 మాత్రమే చెల్లిస్తామంటూ పెరిగిన వేతనాలు అమలు చేయబోమని యాజమాన్యం పేర్కొనడం సరికాదన్నారు. దినసరి వేతనాలపై ఆధారపడి జీవించే తమకు కనీస వేతన చట్టం అమలు చేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. సంస్థలో 150 మంది వివిధ క్యాటగిరీలలో కార్మికులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. తమలో గ్రూపులు తేవడానికి కొద్దిమందికి మాత్రం ఇటీవల వేతనం పెంచి మెజార్టీ కార్మికులకు ఆర్థిక నష్టం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు తాము శ్రీరాంపూర్ సింగరేణి జీఎంకు పెరిగిన వేతనాలు అమలు చేయాలని, బకాయి జీతాలు చెల్లించాలని విన్నవించామన్నారు. అయితే వేతనాలు పెంచబోమని, అవసరమైతే సంస్థను లాకౌట్ ప్రకటిస్తామని యాజమాన్యం హెచ్చరిస్తుందని పేర్కొన్నారు. దీనిపై కార్మికశాఖ అధికారులు, సింగరేణి ఉన్నతాధికారులు స్పందించి తమకు జీఓ ప్రకారం వేతనాలు అమలు చేయించాలని కోరారు. తమ వేతనాల్లోంచి ప్రావిడెంట్ ఫండ్ వాటాను కోత విధిస్తూ వాటిని పీఎఫ్ ఖాతాలో జమ చేస్తున్న వివరాలు వెల్లడించడం లేదని పేర్కొన్నారు. ప్రమాదం జరిగితే సింగరేణి ఆసుపత్రికి కాకుండా ప్రభుత్వ ఆసుపత్రికి పంపిస్తున్నారని పేర్కొన్నారు.


విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న కార్మికులు

ఓసీపీ ప్రభావిత గ్రామంలో జేసీ పర్యటన

శ్రీరాంపూర్, జనవరి5: శ్రీరాంపూర్‌లోని ఓపెన్‌కాస్టు ప్రభావిత గ్రామమైన సింగాపూర్‌లోని ఎస్సీ కాలనీలో శుక్రవారం మంచిర్యాల జాయింట్ కలెక్టర్ సురేందర్ పర్యటించారు. శ్రీరాంపూర్ సీహెచ్‌పీ నుంచి జైపూర్ థర్మల్ విద్యుత్ కేంద్రానికి రైల్వే మార్గం కోసం వేస్తున్న రైల్వేట్రాక్ కింద ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులతో జేసీ చర్చలు జరిపారు. ఇప్పటికే ఓసీపీ నిర్వాసితులుగా ఇండ్ల నష్టపరిహారం, పెరటి భూములకు నష్టపరిహారం చెల్లించామన్నారు. జీఓ డబ్బులు సైతం త్వరలోనే మంజూరవుతాయని పేర్కొన్నారు. సింగాపూర్‌లోని ఇంకా మిగిలి ఉన్న సర్వేలో తప్పిపోయిన ఇండ్లను సందర్శించి పరిశీలించారు. వారికి వెంటనే నష్టపరిహారం ఇప్పిస్తామన్నారు. రైల్వేట్రాక్ నిర్మాణ పనులు జాప్యం కాకుండా ఉండేందుకు నిర్వాసితులు ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో కేటాయించిన స్థలాల్లో ఇండ్లు నిర్మించుకోవాలని కోరారు. వెంటనే సింగాపూర్‌లో రైల్వేట్రాక్ కింద ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులు తమ ఇండ్లను ఖాళీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ శ్రీనివాస్, తహసిల్దార్ కుమారస్వామి, పీఓ కవీంద్ర, ఎస్‌ఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్టేట్ అధికారి బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

మందమర్రిలో బొగ్గు ఉత్పత్తి పెంపునకు కసరత్తు

మందమర్రి, జనవరి5: మందమర్రి ఏరియాలో బొగ్గు ఉత్పత్తి పెంపునకు సంబంధించి యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించింది. దీనిలో భాగంగా కార్మికులు గనులకు గైర్హాజరు కాకుండా ప్రత్యేకంగా పలు నివారణ చర్యలు చేపట్టింది. ఈ నెల 31 నుంచి సమ్మక్క జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో కార్మికుల హాజరుశాతం తగ్గే అవకాశం ఉండడంతో అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందిస్తోంది. మందమర్రి ఏరియాలో ఈ ఆర్థిక సంవత్సరం 40 లక్షల టన్ను లు నిర్దేశించగా ఇప్పటి వరకు 20 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించారు. ఉత్పత్తి లక్షాలకు మూడు నెలలే సమయం ఉన్నందున లక్ష్య సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై జీఎం దృష్టి సారించారు.

బిట్స్

16న ఈపీ ఆపరేటర్ల పోస్టుల భర్తీకి కౌన్సెలింగ్

శ్రీరాంపూర్, జనవరి5: సింగరేణి కాలరీస్‌లో ఖాళీగా ఉన్న జూనియర్, సీనియర్ ఈపీ ఆపరేటర్ల పోస్టుల భర్తీకి ఈ నెల 16న అన్ని ఏరియాల్లో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు టీబీజీకేఎస్ కేంద్ర కమిటి నాయకుడు కనకరాజు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన శ్రీరాంపూర్ విలేకరులతో మాట్లాడారు. సింగరేణిలో ప్రస్తుతం 105 జూనియర్, 105 సీనియర్ ఈపీ ఆపరేటర్ల పోస్టులు భర్తీ చేయాల్సి ఉందన్నారు. ఉదయం 11:30 గంటలకు సీనియర్ ఆపరేటర్లకు, మధ్యాహ్నం 2గంటలకు జూనియర్ ఆపరేటర్లకు కౌన్సెలింగ్ నిర్వహిస్తారని పేర్కొన్నారు. బీ,సీ,డీ గ్రేడ్‌లలో ఉన్న ఈపీ ఆపరేటర్లను సీనియర్లుగా పరిగణిస్తారన్నారు. ప్రస్తుతం 315 మంది దరఖాస్తు చేసుకోగా 105 పోస్టులు భర్తీ చేయాల్సి ఉందని పేర్కొన్నారు. డంపర్ ఆపరేటర్లుగా ఎంపికై ఒక సంవత్సరం శిక్షణ పూర్తి చేసుకున్న ఆపరేటర్లను జూనియర్లు పరిగణిస్తారన్నారు. సింగరేణిలోని శ్రీరాంపూర్, బెల్లంపల్లి, ఆర్జీ-1, మణుగూర్, కొత్తగూడెం ఏరియాలో 16న ఈపీ ఆపరేటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించేందుకు సీఎండీ శ్రీధర్ అంగీకరించినట్లు పేర్కొన్నారు.

నేటి నుంచి కార్మికులకు సీఎంపీఎఫ్ చిట్టీల పంపిణీ

శ్రీరాంపూర్, జనవరి5: సింగరేణి యాజమాన్యం కార్మికులకు 2016-17 సంవత్సరానికి గానూ కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్(సీఎంపీఎఫ్) చిట్టీలను శనివారం నుంచి పంపిణీ చేయనున్నట్లు టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. గత కొన్ని నెలలుగా కార్మికులు తమ భవిష్య నిధి మొత్తాలను సరిచూసుకునేందుకు సీఎంపీఎఫ్ చిట్టీలు జారీ చేయాలని కోరుతున్నారని పేర్కొన్నారు. తమ యూనియన్ కేంద్ర నాయకుడు వెంకట్రావ్ సీఎంపీఎఫ్ కమిషనర్‌తో చర్చలు జరిపి 2016-17 సంవత్సరానికి పీఎఫ్ చిట్టీలను జారీ చేయించారని తెలిపారు.

శ్రీరాంపూర్ ఏరియాలో ఈ నెల 6 నుంచి వారం రోజుల పాటు అన్ని గనులు, విభాగాల్లో కార్మికులకు సీఎంపీఎఫ్ చిట్టీలు గనుల మేనేజర్లు, సంక్షేమాధికారులు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. సీఎంపీఎఫ్ చిట్టీల్లో ఎవైన తప్పులు దొర్లితే అధికారుల దృష్టికి తేవాలని కోరారు.

8న ఆర్జీ-1,2,3 డివిజన్లలో..

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి5: 2016-17 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి కార్మికుల సీఎంపీఎఫ్ ఖాతా చిట్టీలను పంపిణీ చేయనున్నట్టు టీబీజీకేఎస్ ఆర్జీ-2 ఉపాధ్యక్షుడు ఐలిశ్రీనివాస్ ఒకప్రకటనలో పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్నఖాతా వివరాల స్లిప్‌లను కార్మికులకు ఇచ్చేలా సీఎంపీఎఫ్ కమిషనర్‌తో చర్చించినట్టు ఐలిశ్రీనివాస్ తెలిపారు. ఆర్జీ-1,2,3 డివిజన్లకు చెందిన కార్మికులకు ఈ నెల 8న పంపిణీ జరుగుతుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. కార్మికులు సీఎం పీఎఫ్ చిట్టీలను తీసుకోవాలని కోరారు.

అవీ.. ఇవీ..



పాల శీతలీకరణ కేంద్రంలో పరిశీలిస్తున్న సీఎండీ

పాడి పరిశ్రమ రైతులను ప్రోత్సహించాలి

» సీఎండీ నిర్మల

ఆదిలాబాద్‌టౌన్, జనవరి 5: రాష్ట్రంలో రైతులు ఎక్కువగా వ్యవసాయంపై ఆధార పడుతున్నారని, పంటలు పండని సమయంలో తీవ్రంగా నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అందుకు ప్రత్యామ్నాయంగా పాడి రైతులను ప్రోత్సహించాలని పాడి పరిశ్రమ సీఎండీ నిర్మల అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రాన్ని సందర్శించి పాడి గేదెల పెంపకాన్ని, పాలశీతలీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ పాల ఉత్పత్తిని పెంచేందుకు పాడి రైతులను ప్రోత్సహించాలన్నారు. వ్యవసాయంపై ఆధారపడకుండా రైతులను పాడి పరిశ్రమవైపు కూడా ఆసక్తి కనబర్చేలా అవగాహన కల్పించాలని కోరారు. పాడి రైతులను ప్రోత్సహించినట్లయితే వారికి ఆర్థికంగా ఆసరాగా ఉంటుందన్నారు. రైతులు పాలశీతలీకరణ కేంద్రానికి పాలను అధికంగా తెచ్చేలా చూడాలన్నారు. ఇందులో డీడీ నాగేశ్వర్‌రావు, ఈఈ దేవందర్, పాలశీతలీకరణ జీఎం శ్రావణ్‌కుమార్‌లున్నారు.



కేంద్రంలో పాలని పరిశీలిస్తున్న నిర్మల్ కలెక్టర్

'పాల ఉత్పత్తుల అభివృద్ధికి సర్కారు కృషి'

నిర్మల్‌టౌన్, జనవరి 5: రాష్ట్ర వ్యాప్తంగా పాల ఉత్పత్తులను పెంపొందించి మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని విజయ పాల డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ నిర్మల, నిర్మల్ కలెక్టర్ ప్రశాంతి అన్నారు. సోఫీనగర్‌లో పాల డెయిరీ కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించారు. రూ. 50లక్షల వ్యయంతో క్రొత్తగా నిర్మిస్తున్న భవనాన్ని పరిశీలించిన వారు వారం రోజుల లోపలికి పాత శీతలీకరణ యంత్రాలను మార్చిడి చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. అన్ని జిల్లాలో పాడి పరిశ్రమ సమైఖ్య సంఘాలను ఏర్పాటు చేసి ఆ సంఘాల ద్వారా పాల ఉత్పత్తిని పెంపొందించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ దేవేందర్ రెడ్డి, విజయ డెయిరీ నిర్వహకులు నాగేశ్వర్‌రావు, రవి, రమణా రెడ్డి, వకేపీ సభ్యులు పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

ఆమె చుట్టూ.. వేధింపుల ఉచ్చు!

» గడిచిన యేడాదిలోనే 275 వేధింపుల కేసులు

» మహిళలపై ఆగని అఘాయిత్యాలు

» కేసులు నమోదు చేస్తూ వదిలేస్తున్న పోలీసులు

ఆదిలాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఆడపిల్ల అన్న అక్కసుతో ఒకడు.. ప్రేమించడం లేదని మరోకడు.. వరకట్న వేధింపులతో ఇంకొక్కడు.. ఇలా రక్తపుముద్ద ఆడరూపం దాల్చిన పుట్టి నుంచి కనుమూసే వరకు వివిధ రకాలుగా మహిళలను వేధింపులకు గురి చేస్తూ అంతమొందిస్తునే ఉన్నారు. మందు.. విందు.. పసందు.. నెత్తికెక్కితే ఎంతకైనా తెగిస్తున్నాడు మగాడు. ఇటీవల గజల్ శ్రీనివాస్ లైంగిక వేధింపుల కేసులో అరెస్టు కావడం కూడా ఇలాంటి కోవకే చెందిందంటున్నారు. ఈ సంఘటనతో యావత్ రాష్ట్రమంతా కలకలం రేపుతోంది. ఇలాంటి సంఘటనలే ఆదిలాబాద్ జిల్లాలో కూడా తరుచు చోటు చేసుకోవడం ఆందోళనకు దారి తీస్తోంది. గడిచిన 2017లోనే జిల్లావ్యాప్తంగా 275 మహిళ వేధింపు కేసులు నమోదు కాగ, అందులో ఆత్యాచారం కేసులు 17, మరో 258 కేసులు మహిళలను వివిధ రకాలుగా వేధింపులకు గురి చేసినవి కావడం గమనార్హం. గత 2016లో 27ఆత్యాచార కేసులు కాగ, 320 వేధింపు కేసులుగా పోలీసులు నమోదు చేశారు. గత రెండేళ్లలో కేసుల నమోదు కాస్త తగ్గ ముఖం పట్టిన మహిళలపై అఘాయిత్యాలు ఆగడం లేదంటున్నారు. విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇండ్లలో మహిళలు వేధింపులకు గురవుతునే ఉన్నారు. అయితే నేరాలకు పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకోక పోవడతోనే అఘాయిత్యాలు పెరిగి పోతున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

● **వింటే సరే.. లేదంటే దాడే!!**

వింటే సరే.. కాదు కూడదు అంటే కామాంధులు రెచ్చిపోయి దాడులకు ఎగబడుతున్నారు. గత నెల రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో చదువుకుంటున్న ఓ యువతిపై ప్రేమ పేరిట వేధిస్తూ తన మాట కాదన్నదని ఆ యువతిపై ఓ యువకుడు బీరు సీసాతో దాడికి దిగడంతో యువతి తీవ్ర గాయాలపాలైంది. ఈ సంఘటనను మరిచి పోక ముందే జైనథ్ మండలం అడ గ్రామానికి చెందిన వివాహిత పై కట్టుకున్న భర్తనే కిరోసిన్ పోసి నిప్పంటించిన సంఘటన జిల్లాలో కలకలం రేపింది. నిత్యం ఇలా ఏదో ఓ చోట మహిళలపై వేధింపులు జరుగుతునే ఉన్నాయి. కొన్ని సంఘటనలు వెలుగు చూస్తున్న పరువు పోతుందన్న కారణంగా మరెన్నో సంఘటనలు కాలగర్భంలోనే కలిసి పోతున్నాయి. మహిళల వేధింపుల పై ఎన్నో కేసులు నమోదవుతున్న కొందరు తమ ఆర్థిక, రాజకీయ పలుకుబడితో శిక్షల నుంచి తప్పించుకుంటున్నారు. గ్రామ పెద్దలు, పోలీసులు రాజీ కుదర్చడంతో సులువుగా కటకటాల నుంచి బయట పడుతున్నారు. ఇటీవల షీ టీంల పర్యవేక్షణతో కొంత మేరకు అడ్డుకట్ట పడుతున్న గుట్టుచప్పుడు కాకుండా ఎన్నో అఘాయిత్యాలు జరిగి పోతునే ఉన్నాయి.



ఇటీవల దాడికి గురైన యువతిని ఆసుపత్రికి తరలిస్తున్న పోలీసులు(ఫైల్)

● **కేసులు నమోదు చేస్తూ వదిలేస్తున్నారు**

మహిళ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని లొంగదీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఏదైనా సంఘటన వెలుగులోకి వస్తేనే పోలీసులు చర్యలు తీసుకుంటున్నారే తప్పా ఫిర్యాదు అందలేదన్న కారణంతో వదిలేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. కొన్ని గ్రామాల్లో కుల పెద్దలే నష్ట పరిహారం చెల్లిస్తూ బయటకు పొక్కకుండా జాగ్రత్త పడుతున్నారు. పోలీసుల వద్దకు వెళ్తే అడవ దడపగా కేసులు నమోదు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారే తప్ప, మార్పు దిశగా కనీస ప్రయత్నాలు చేయడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. అలాగే ఓసారి తప్పు చేసిన వ్యక్తి మరోసారి తప్పు చేయకుండా కఠినంగా వ్యవహరించక పోవడంతోనే ఇలాంటి సంఘటనలు పునరావృతమవుతున్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. మహిళల రక్షణ చట్టాల పై పెద్దఎత్తున ప్రచారం చేస్తే కొంత మేరకైనా మహిళలపై వేధింపులు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందంటున్నారు.

● **ఇవీ చట్టాలు**

ఇండియన్ పినల్ కోర్డు ప్రకారం మహిళలను ఏ రూపంలో వేధింపులకు గురి చేసిన శిక్షార్హులే అవుతారు. మహిళల ముందు అశ్లీల చేష్టలు, పాటలు పాడిన 294(ఎ,బి) ప్రకారం శిక్ష పడే అవకాశం ఉంది. అశ్లీల పుస్తకాలు, బొమ్మలు చూపిన సెక్షన్ 292 ప్రకారం, వెకిలి చేష్టలు, అసభ్య ప్రవర్తన, బూతు కామెంట్లు చేసిన సెక్షన్ 509, లైంగిక దాడికి పాల్పడిన సెక్షన్ 354, అత్యాచారం చేస్తే సెక్షన్ 375, 376 ప్రకారం, మహిళ పట్ల భర్త, బంధువులు క్రురంగా ప్రవర్తించిన 498(ఎ) సెక్షన్ల కింద నిందితులకు కఠిన శిక్షలు పడే అవకాశం ఉంటుంది. మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే చట్టం నుంచి రక్షణ పొందే వీలుంటుంది.

● **కఠిన చర్యలు తీసుకుంటున్నాం**

- నర్సింహారెడ్డి, ఆదిలాబాద్ డీఎస్పీ



మహిళలను వేధింపులకు గురి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. అలాగే షీ టీంలను అప్రమత్తం చేస్తూ ఆకతాయిల ఆగడాలు కట్టిస్తున్నాం. వేధింపులకు గురయ్యే మహిళలు పోలీసులకు సమాచారం అందజేస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం. పలు కళాశాలల్లో మహిళ చట్టాలపై అవగాహన కల్పిస్తున్నాం. జన సంచార ప్రదేశాలలో మరింత నిఘాను పెంచుతాం. నేరానికి పాల్పడిన వారు ఏస్థాయిలో ఉన్న వదిలి పెట్టేది లేదు.

ముగిసిన 'భూ ప్రక్షాళన'!

» పక్కాగా భూముల లెక్కా » నిర్మల్ జిల్లాలో వివాదాస్పద భూములకు పరిష్కారం

నిర్మల్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): నిర్మల్ జిల్లాలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 428 రెవెన్యూ గ్రామాల్లో 8.65.625 ఎకరాల భూ ప్రక్షాళన పూర్తయింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సెప్టెంబర్ నెలలో ప్రారంభించిన భూప్రక్షాళన గడువులోగా పూర్తయిన నేపథ్యంలో జిల్లాలో భూముల ప్రక్షాళన దాదాపు పూర్తయినట్లే. రెవెన్యూ అధికారుల సమాచారం మేరకు 22.614 ఎకరాలు వివాదాస్పదమైన భూములు కాగా 97శాతం వరకు ఎలాంటి వివాదాలు లేనివిగా తేల్చారు. 4.76.929 సర్వే నెంబర్‌లో జిల్లా వ్యాప్తంగా సర్వే పూర్తి చేశారు. 4.50.136 సర్వే నెంబర్లు ఎలాంటి వివాదాలు లేవు. కాగా 2.25.361 సాదీబైనామా ఉన్నాయి. 2 లక్షల207 ఎకరాలు అటవీ శాఖ భూములుండగా 11.093 వివాదాస్పదంలో ఉన్నాయి. 7506 ఎకరాలు వక్ఫ్ భూములు, కాగా 2044 వివాదాస్పదంలో ఉన్నాయి. దేవాదాయ, ధర్మదాయ శాఖకు చెందినవి 828 ఎకరాలు కాగా 87 వివాదంలో ఉన్నాయి. వ్యవసాయేతర భూములు 22855 ఎకరాలు కాగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు తదితరమైన 40125 ఎకరాలున్నట్లుగా ఇప్పటి వరకు గుర్తించారు. ఒక్కొక్క గ్రామంలో పది రోజుల పాటు అధికారుల బృందం మకాం వేసి భూముల లెక్కలు పక్కాగా తేల్చారు. రాబోయే రోజుల్లో వ్యవసాయ దారులకు ముఖ్యమంత్రి కేసీఆర్ అందించే పంట పెట్టుబడి ఈ భూ ప్రక్షాళన ఆధారంగానే కానుండడంతో వ్యవసాయ కుటుంబాలు తమ భూముల భూ ప్రక్షాళనలో నిర్ధారించుకొని ప్రభుత్వం నుంచి గుర్తింపుపత్రం పొందారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యేలను సైతం భూప్రక్షాళన కార్యక్రమం పూర్తయ్యే వరకు నియోజకవర్గంలోని గ్రామాల్లో పర్యటించాలని ఆదేశించడంతో భూ ప్రక్షాళన కార్యక్రమంపైనే దృష్టి సారించారు. గ్రామాల్లోని రైతులు కొత్తగా ఏర్పడ్డ రైతు సేవా సమితులతో పాటు భూ యజమానులు దీక్షలో పాల్గొని విజయానికి కృషి చేశారు. సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ మూడు నెలల పాటు భూ ప్రక్షాళన కొనసాగింది.



నిర్మల్ జిల్లాలో రైతులకు వన్-బి పత్రాలు అందిస్తున్న దృశ్యం(ఫైల్)

● **26నుంచి పాస్ పుస్తకాలు**

ప్రభుత్వ ఆదేశానుసారంగా పూర్తయిన భూ ప్రక్షాళనలో లెక్క పక్కాగా తేలగా.. వివరాలు కంప్యూటరీకరించారు. వీటి ఆధారంగా రాబోయే రోజుల్లో రైతులకు ప్రయోజనం లభించనుంది. జనవరి 26 నుంచి కొత్త పాస్ పుస్తకాలు రైతులకు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో పట్టెదారు పాస్ పుస్తకాలు, హక్కు పత్రం జారీ చేయగా ప్రస్తుతం ఒకే పాస్ పుస్తకాన్ని అందజేయనున్నారు.

● **పారదర్శకంగా భూ ప్రక్షాళన : జేసీ శివలింగయ్య**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూప్రక్షాళన నిర్మల్ జిల్లాలో పారదర్శకంగా నిర్వహించాం. సమస్యాత్మకం మినహా మిగిలిన భూముల వివరాలు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కంప్యూటరీకరించాం. జనవరి 26వ తేదీ తరువాత ప్రభుత్వం రైతులకు పాస్ పుస్తకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటోంది. అందరి సమన్వయంతో సకాలంలో భూ ప్రక్షాళన పూర్తి చేశాం.

సామర్థ్యాల సాధనలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం : రాష్ట్ర బృందం

నిర్మల్‌కల్చరల్, జనవరి 5: ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యాసన సామర్థ్యల సాధనలో ఉపాధ్యాయులు కీలకపాత్ర వహించాలని రాష్ట్ర పరిశీలన బృందం స్పష్టం చేసింది. నిర్మల్ జిల్లాలోని పలు పాఠశాలల్లో రెండు రోజుల పాటు బృందం పర్యటించింది. నిర్మల్ డీఈవో ప్రణీత అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో పరిశీలకుల బృందం పలు అభిప్రాయాలు వ్యక్తం చేసింది. విద్యార్థులు చదవడం, రాయడం, గణితంలో సామర్థ్యాలు నిరంతరం మూల్యాంకనం చేశారు. లఘు పరీక్షలు, పుస్తక పఠనం, ప్రాజెక్టుల తయారీ, తదితర అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల అధికారులు, సెక్టోరియల్, నోడల్ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

● **ఆశ్రమ పాఠశాల తనిఖీ**

భైంసా, జనవరి 5: పట్టణంలోని పిప్రి కాలనీ పరిధిలో గల బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలను శుక్రవారం రాష్ట్ర పరిశీలన బృందం తనిఖీ చేసింది. గిరిజన సంక్షేమ శాఖ కమిషన్ హైదరాబాద్ ఆదేశాల మేరకు మహాజన్ రమేష్ సారథ్యంలోని రాష్ట్ర పరిశీలన బృందం ఆశ్రమ పాఠశాలలో తనిఖీలు చేపట్టింది. ఇందులో భాగంగా పాఠశాలలోని మౌలిక వసతులు, అకాడమిక్ రికార్డులు, లైబ్రరీ, ల్యాబోరేటరి, పాఠశాల పనితీరు, తరగతి బోధన, తదితర అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పరీక్షల విభాగాల్లో పలు రికార్డులను పరిశీలించారు.



భైంసాలో విద్యార్థులను వివరాలను సేకరిస్తున్న రాష్ట్ర పరిశీలన బృందం ప్రతినిధులు





లైట్ అప్ 2018

ప్రపంచంలోనే అతి ఎత్తయిన బిల్డింగ్ బుర్జ్‌ఖలీఫా.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 2018 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతూనే గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది.

- బుర్జ్‌ఖలీఫా వేదికగా జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో 'లైట్ అండ్ సౌండ్ షో' పర్యాటకులకు వినోదం పంచింది.
- కొత్త సంవత్సరం అనగానే ఏ దేశంలో అయినా సాధారణంగా బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుతారు. దానికి భిన్నంగా యూఏఈ మాత్రం దుబాయ్‌లో అదిరిపోయే లైటింగ్‌షోను ఏర్పాటు చేసింది.

ఈ షోకు 'లైట్‌అప్ 2018' అని పేరు పెట్టారు. ఈ షోను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఐదు నెలల ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించారు. మొత్తం 300 మంది నిపుణులు అన్ని రోజుల పాటు పరిశ్రమించి అద్భుతమైన లైటింగ్ దృశ్యాలను ఆవిష్కరించారు.

- కొత్త సంవత్సరం వేడుకల కోసం దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా వద్ద యూఏఈ ఏర్పాటు చేసిన లైటింగ్ అండ్ సౌండ్‌షోకు అనేక ప్రత్యేకతలున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)స్థాపకులు షేక్ జాయేద్ బిన్‌కు నివాళిగా ఈ లైట్ అండ్ సౌండ్ షోను ఏర్పాటు చేశారు. 2018 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ జాయెద్'గా యూఏఈ ప్రకటించింది.
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లైట్ అండ్ సౌండ్ షోగా గిన్నిస్ రికార్డులకెక్కింది.

✧ లైట్‌అప్‌షోకు అవసరమైన వస్తువులను వివిధ దేశాల నుంచి తెప్పించారు.
✧ 7 కి. మీ. పొడవైన విద్యుత్ వైర్లను, 25 కి. మీ. పొడవైన తాళ్లను వాడారు.
✧ నేపథ్య సంగీతాన్ని దుబాయ్, కైరోల్లోని స్టూడియోల్లో రికార్డు చేశారు.
✧ 80 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు.

- బుర్జ్ ఖలీఫా బిల్డింగ్ మొత్తానికి లైట్‌షోతో ఏర్పాటు చేశారు.
- ఇది విస్తీర్ణంలో 20 ఫుట్‌బాల్ మైదానాలంత (సుమారు 27 ఎకరాలు) ఉంటుంది.
- ఇంతకు ముందు ఈ రికార్డు చైనాలోని ఐసీసీ బిల్డింగ్ పేరు మీద ఉంది.

నోరు తిరుగుతోందా?

How much wood, would a woodchuck chuck if a woodchuk, could chuck wood?




పొడుపు కథ

కాళ్లు లేవు గానీ నడుస్తుంది. కళ్లు లేవు గానీ ఏడుస్తుంది. ఏమిటది?



పజిల్ పూరించండి



పద్యం

నిండునదులు పారు నిలిచి గంభీరమై
వెర్రివాగు పారు వేగఁబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : సెలయేరు వేగంగా ప్రవహించి అన్నింటినీ ధ్వంసం చేసినట్టే జ్ఞానం లేని వాడు ఆవేశంతో అన్ని పనులూ చెడగొడుతాడు. వివేకవంతుడు నిండు నది వలె పనులు సక్రమంగా పూర్తి చేస్తాడు.

జంతర్ మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ణపయంరి ▶..............
2. భవంవై ▶..............
3. శ్చితానిర్థం ▶..............
4. ధుబంత్రులుమి ▶..............
5. కరాపోలుక ▶..............

ఆణిముత్యం

ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తియ్యగా ఉంటుంది.





జతపరచండి

ఈ ప్రముఖులనూ, వారి స్మారక స్థలాలనూ జతపరచండి

1. మహాత్మాగాంధీ	ఎ. శక్తిస్థల్
2. జవహర్‌లాల్‌నెహ్రూ	బి. విజయ్‌ఘాట్
3. లాల్‌బహదూర్ శాస్త్రి	సి. రాజ్‌ఘాట్
4. ఇందిరాగాంధీ	డి. శాంతివనం
5. బాబూ జగ్జీవన్‌రామ్	ఇ. చైత్రభూమి
6. బి.ఆర్. అంబేద్కర్	ఎఫ్. సమతాస్థల్

పదాలు కనుక్కోండి


shoe		x	k	c	o	l	b
duck		l	n	e	e	r	g
doll		l	g	l	o	b	e
globe		o	q	n	c	w	c
block		d	n	s	h	o	e
green		u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్



1. LICPOE ____
2. IRF ____
3. RICME ____
4. MMCOISIONRE ____
5. SPINEORCT ____

దారి కనుక్కోండి



ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. కుక్క
2. DOG
3. कुत्ता



నీడలు గుర్తించండి



జవాబులు

పజిల్ పూరించండి : 17 (కనుక్కోవాల్సిన సంఖ్య ఎదురుగా ఉన్న రెండు అంకెలను కూడాలి 9+8=17), **జతపరచండి:** 1 సి, 2 డి, 3 బి, 4 ఎ, 5 ఎఫ్, 6 ఇ. **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. POLICE, 2. FIR, 3. CRIME, 4. COMMISSIONER , 5. INSPECTOR, **పొడుపు కథ :** మేఘం, **జంతర్‌మంతర్ :** 1. పరిణయం, 2. వైభవం, 3. నిశ్చితార్థం, 4. బంధుమిత్రులు, 5. రాకపోకలు



గోదావరి జలాన్ని సేకరిస్తున్న మెస్రం వంశీయులు

నాగోబా అభిషేకానికి గంగాజలం

▸▸ కాలి నడకన తరలివచ్చిన మెస్రం వంశీయులు

జన్నారం, జనవరి 5: ఆదివాసీ గిరిజనుల అతిపెద్ద వేడుక కేస్లాపూర్ జాతర త్వరలో ప్రారంభం కానుండగా, వారి ఆరాధ్యదైవం నాగోబాను పవిత్ర గంగా జలాలతో అభిషేకించడం ఆనవాయితీగా వస్తున్నది. ఏటా మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని గోదావరి నదిలో గల హస్తినమడుగు నుంచి జలాలను ప్రత్యేక కలశంలో సేకరించి తీసుకెళ్తారు. గత నెల 25న కేస్లాపూర్, నాగోబా ఆలయం నుంచి ఆలయ ప్రధాన పూజారులు హనుమంత్‌రావు, కోసు, తుకుడోజి, నేత్రం తిరుపతి ఆధ్వర్యంలో 22 కుటుంబాలకు చెందిన మెస్రం వంశీయులు మొత్తంగా 125 మంది కాలినడకన కవ్వాల అభయారణ్యం గుండా జన్నారం మండలంలోని కలమడుగు గోదావరి తీరానికి శుక్రవారం తెల్లవారుజామున చేరుకున్నారు. ముందుగా గోదావరి ఒడ్డును అనుమతి అడిగి నదిలోకి ప్రవేశించి మూకుమ్మడిగా పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం జరి(కలశం)లో హస్తినమడుగులో గోదావరి జలాన్ని సేకరించి, కర్రకు కట్టి కరోడ హనుమంత్‌రావు, కోసు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం మెస్రం వంశీయులు తమ వెంట తెచ్చిన ధాన్యం(గోటితో ఒలిచిన కొత్తబియ్యం)తో నైవేద్యం వండి గోదావరికి సమర్పించి, సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా కరోడ హనుమంత్‌రావు, కోసు మాట్లాడుతు ఈ నెల 12న కేస్లాపూర్‌లోని నాగోబా ఆలయం వద్దకు పాదయాత్రన చేరుకుంటామన్నారు. ఆలయ ప్రాంగణంలోని మర్రి చెట్టుకు నదీ జలాలను కట్టి జాతర మహోత్సవానికి ముందు వాటితో నాగోబా ప్రతిమను అభిషేకిస్తామని వెల్లడించారు.



కాలినడకన కలమడుగు గోదావరి తీరానికి చేరుకుంటున్న మెస్రం వంశీయులు




మధ్యాహ్న భోజనం తింటున్న విద్యార్థులు

మధ్యాహ్న భోజనంలో ఇక 'బిర్యానీ' ఘుమఘుమలు

ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనంలో ఇక వెజ్ బిర్యానీ ఘుమఘుమలాడనుంది. ప్రతి శని వారం కూరగాయలతో తయారుచేసిన బిర్యానీని వడ్డించాలంటూ విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వాగతిస్తుండగా, ప్రస్తుతం తమకు చెల్లిస్తున్న రేట్లతో బిర్యానీ కాదు కదా, కూరగాయల భోజనమూ సాధ్యం కాదని వంట ఏజెన్సీలు చెబుతున్నాయి. ఒక్కో విద్యార్థికి రూ.15 చొప్పున చెల్లిస్తే కచ్చితంగా వండిపెడతామని స్పష్టం చేస్తున్నాయి.

◆ మంచిర్యాల అర్బన్



- ప్రతి శనివారం వడ్డించాలంటూ విద్యాశాఖ ఆదేశాలు
- ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు
- ఈ రేట్లతో సాధ్యం కాదంటున్న వంట ఏజెన్సీలు
- ఒక్కో విద్యార్థికి రూ.15 చొప్పున చెల్లించాలని డిమాండ్

● మెనూలో మార్పులు..

ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్నభోజనం మెనూలో సర్కారు పలు మార్పులు చేసింది. ఇకపై ప్రతి శనివారం వెజిటబుల్(కూరగాయల) బిర్యానీ పెట్టాలని నిర్ణయించింది. ఈమేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కిషన్, అన్ని జిల్లాల విద్యాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం అమలుతీరును పరిశీలించిన కేంద్రబృందం మెనూ మార్చాలని సూచించింది. రకరకాల కూరగాయలు, బఠానీలు, శనగలు, మీల్మేకర్, తదితర పదార్థాలతో బిర్యానీ వండి పెడితే విద్యార్థులు ఇష్టంగా తినడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించినట్లు కూడా ఉంటుందని అభిప్రాయపడింది. ఆమేరకు ప్రతి శనివారం బిర్యానీ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించినా అమలుతీరుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

● ఇదీ మెనూ..

ప్రతి శనివారం ఒకే రకంగా కాకుండా మార్పు ఉండేలా కేంద్ర బృందం మెనూను సూచించింది. బఠానీ పలావ్, కూరగాయలతో కుర్మా, కాబూలీ శనగలు, కూరగాయలతో బిర్యానీ, మీల్మేకర్ బిర్యానీ, కూరగాయలతో కుర్మా, మునగకాయఆకు, పెసరు పప్పుతో కిచిడీ, చెట్నీ, అన్నం, టమాటా, బఠానీల కూర, అన్నం, పెసరు పప్పు, సోయాచిక్కుడు కూర ఉండాలని నిర్దేశించింది.

● సాధ్యమేనా?

కూరగాయల బిర్యానీ పెట్టాలని ఆదేశాలు జారీ చేసిన సర్కారు, ఆమేరకు ఏజెన్సీలకు చెల్లించే ధరల పెంపుపై మాత్రం ఎలాంటి నిర్ణయం ప్రకటించలేదు. దీనిపై ఏజెన్సీలు పెదవివిరుస్తున్నాయి. ప్రభుత్వం చార్జీలు పెంచకపోతే శనివారం విజిటెబుల్ బిర్యానీ కాదు కదా, ప్రతిరోజూ కూరగాయలు పెట్టడం కూడా సాధ్యం కాదని స్పష్టం చేస్తున్నాయి. మార్కెట్లో కూరగాయల ధరలు పెరుగుతుండగా, ఆమేరకు ఏజెన్సీలకు చార్జీలు పెంచకపోవడంతో భోజనంలో నాణ్యత నానాటికీ దిగజారుతున్నది. బడుగు, బలహీనవర్గాల పిల్లలు విద్యకు దూరం కాకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని 2001లో ప్రారంభించింది. లక్ష్యం ఉన్నతంగా, మెనూ గొప్పగా ఉన్నప్పటికీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో సర్కారు విఫలమవుతూనే వస్తున్నది. 1 నుంచి 5వ తరగతి చదివే విద్యార్థులకు ఒక్కొక్కరికి రోజుకు గుడ్డు పెడితే రూ. 8. పెట్టని రోజు రూ. 4.13 పైసలు, 6 నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గుడ్డు పెడితే రూ.10, పెట్టని రోజు రూ.6.12పైసల చొప్పున ఏజెన్సీలకు చెల్లిస్తున్నది. ఏళ్ల తరబడి ఈ మొత్తాన్ని ప్రభుత్వం పెంచడం లేదు. ప్రస్తుతం మార్కెట్లో ఏ కూరగాయ ధర చూసినా కిలోకు రూ.50కు తక్కువ లేదు. ప్రభుత్వం చెల్లిస్తున్న ధరలతో గిట్టుబాటు కాక, నిర్వాహకులు ఆలుగడ్డ, చారు, పలుచని పప్పుకే పరిమితమవుతున్నారు. ఇతర కూరగాయలు లేకపోవడం వల్ల భోజనం రుచించక విద్యార్థులు సగం కడుపుతో సరిపెట్టుకుంటున్నారు.



ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వద్ద విద్యార్థులు



భోజనం కోసం క్యూలో ఉన్న విద్యార్థులు

● కనీసం రూ.15చెల్లిస్తేనే..

మంచిర్యాల జిల్లాలో 720 పాఠశాలలుండగా, 56 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిపై మధ్యాహ్న భోజనం పథకం కింద రోజుకు రూ.4 లక్షలకు పైగా ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. నాణ్యమైన భోజనం అందాలంటే ఒక్కో విద్యార్థిపై కనీసం 15 రూపాయల వంతున చెల్లించాలని ఏజెన్సీలు డిమాండ్ చేస్తున్నాయి. ఇందుకు అదనంగా ప్రతిరోజూ మరో రూ.2 లక్షలు ఖర్చు చేయాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఇలా చేస్తే భోజనంలో నాణ్యత పెరిగే అవకాశాలున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

ఉట్టికెగరలేనమ్మ..

-వెంకటేశ్వర్‌రావు, విద్యార్థి తండ్రి



ప్రభుత్వ నిర్ణయం ఉట్టికి ఎగరలేనమ్మ.. స్వర్గానికి ఎగిరిందట అన్నట్లుగా ఉన్నది. ధరల పెరుగుదలతో ప్రస్తుతం ఉన్న మెనూనే పాటించే పరిస్థితి లేదు. వారానికి మూడుసార్లు గుడ్డు అందడం లేదు. చాలాసార్లు నీళ్ల చారు, ఆలుగడ్డ కూరతోనే సరిపెడుతున్నారు. ఇప్పుడు బిర్యానీ ఎలా పెడుతారు? పెట్టినా నాణ్యత ఉంటుందా? అందువల్ల ఏజెన్సీల సమస్యలు పరిష్కరించి, ఆ తర్వాతే ఇలాంటి నిర్ణయాలు తీసుకోవాలి.

ప్రభుత్వం రేట్లు పెంచితే బిర్యానీ పెడుతాం..

- పుష్పలత, వంట ఏజెన్సీ బాధ్యురాలు, బాలుర పాఠశాల (మంచిర్యాల)



ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి ప్రస్తుతం రూ.6 చొప్పున చెల్లిస్తున్నది. కానీ పెరుగుతున్న కూరగాయలు, సరుకుల ధరలతో ప్రస్తుతం ఉన్న మెనూనే కొనసాగించలేక పోతున్నాం. ఈ ధరల్లో ఇక ప్రతి శనివారం వెజ్ బిర్యానీ పెట్టడం ఏమాత్రం సాధ్యం కాదు. గత ఆరు నెలల నుంచి ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదు. ముందుగా బిల్లులు చెల్లించి, రేట్లు పెంచితే తప్పకుండా బిర్యానీ వండిపెడుతాం.

పిల్లలు ఇష్టంగా తింటారు..

- కిషన్, ప్రధానోపాధ్యాయుడు, బాలుర పాఠశాల



రోజూ పెట్టే భోజనానికి భిన్నంగా శనివారం బిర్యానీ పెడితే విద్యార్థులు ఇష్టంగా తింటారు. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. మెనూను సక్రమంగా పాటించేలా చర్యలు తీసుకుంటాం.

నాణ్యంగా ఉండాలి..

-డీ అంజలి, విద్యార్థిని



ప్రభుత్వం బిర్యానీని పెడితే మంచిదే. కానీ నాణ్యంగా ఉండాలి. తాజా కూరగాయలు, సరుకులు వాడాలి. లేకుంటే తినే పరిస్థితి ఉండదు.

మంచి నిర్ణయమే కానీ..


- గొర్క సుశీల, వంట ఏజెన్సీ



ప్రభుత్వం మధ్యాహ్న భోజనంలో భాగంగా ప్రతి శనివారం విజిటెబుల్ బిర్యానీ పెట్టాలనుకోవడం మంచి నిర్ణయమే. కానీ అంతకు ముందు ఏజెన్సీలకు చెల్లించే రేట్లను సవరించాలి. మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వం సూచించిన మెనూలోని కూరగాయలు, సరుకులు దొరకడం కష్టం. 30, 40 కిలోమీటర్ల దూరం వెళ్లి తెచ్చుకోవాల్సి ఉంటుంది. ఇందుకు అయ్యే రవాణా చార్జీలు చెల్లించాలి. ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి రూ.15 చెల్లిస్తేనే ఇవన్నీ సాధ్యమవుతాయి.

బిర్యానీ అంటే ఇష్టం..

-ఎండీ నౌసీన్, విద్యార్థి




బిర్యానీ అంటే చాలా ఇష్టం. ప్రతి శనివారం పెడితే మంచిదే. కడుపు నిండా తినవచ్చు. ఈ విషయం తెలిసి విద్యార్థులందరూ సంతోషంతో ఉన్నారు. నాణ్యంగా ఉండాలి..

సమస్యల జాతర!

దక్షిణ భారతదేశంలో తొలి ఆదివాసీ ఉత్సవంగా గుర్తింపు పొందిన జంగుబాయి జాతరను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పుష్యమాసం నుంచి ప్రారంభమై, నెలపాటు కొనసాగే వేడుకలకు ఆరు రాష్ట్రాల నుంచి గిరిజనులు తరలివస్తుండగా, కనీస ఏర్పాట్లు కరువయ్యాయి. ఈ క్షేత్రానికి వెళ్లేందుకు కనీస రోడ్డు సౌకర్యం లేదు. తాగేందుకు మంచినీరు కూడా దొరకని పరిస్థితుల్లో ఆదివాసీ భక్తులు అష్టకష్టాలు పడుతున్నారు.

◆ కెరమెరి





జంగుబాయి దేవత కొలువైన గుట్ట, (ఇన్‌సెట్‌లో) జంగుబాయి గుహ

- జంగుబాయి క్షేత్రంలో కనీస వసతులు కరువు
- రాళ్లు, ముళ్ల బాటే దిక్కు
- కనిపించని మరుగుదొడ్లు, సత్రాలు
- ఇంకిపోయిన టొప్లకాస వాగు
- తాగునీటికి తాండ్లాటే
- గిరిజన భక్తుల అష్టకష్టాలు

● సాహ్యాద్రి కొండల్లో..

కెరమెరి మండలం పరందోళి గ్రామ పంచాయతీ పరిధిలోని మహారాజ్ గూడ అడవుల్లో, సాహ్యాద్రి శ్రేణుల నడుమ జంగుబాయి క్షేత్రం ఉన్నది. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న ఈ ఆలయంపై ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయి. పుష్యమాసంలో ప్రారంభమై, నెలపాటు కొనసాగే జాతరకు తెలంగాణ, మహారాష్ట, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచి ఆదివాసీ భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. వెట్టి, తురం, కొడప, రాయిసిడాం, సలాం, మరప, హెర్రకుంరం, మండాడి గోత్రాలకు చెందిన వేలాది మంది మొక్కులు చెల్లించుకుంటారు.

● ఎటుచూసినా సమస్యలే..

❖ తీవ్ర నీటి ఎద్దడి..

జంగుబాయి సన్నిధిల్లో నీటి ఎద్దడి తీవ్రమైంది. ఈ ఏడాది అనుకున్న స్థాయిలో వర్షాలు కురవక ఇక్కడి టొప్లకాస(వాగు) ఎండి పోయింది. దీంతో భక్తులు రెండు కిలో మీటర్ల దూరంలోని మహారాజ్ గూడ నుంచి ఎడ్లబండ్లపై డ్రమ్ములతో నీళ్లు తెచ్చుకొని తాగునీటికీ, వంటలకూ వాడుకుంటున్నారు. జంగుబాయి దర్శనానికి ముందు గిరిజన సంప్రదాయం ప్రకారం, టొప్లకాస నీటితో కాళ్లు శుభ్రం చేసుకోవడం ఆనవాయితీ. కానీ టొప్లకాసలో నీళ్లు లేకపోవడంతో ఆదివాసీలు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు బోర్లు ఏర్పాటు చేసి, నీటి సమస్య తీర్చాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు.



జంగుబాయి క్షేత్రానికి కాలినడకన వెళ్తున్న భక్తులు(ఫైల్)

❖ రాళ్లు, ముళ్ల పైనే నడక..

భక్తులు కెరమెరి నుంచి అనార్‌పల్లి, పరందోళి మీదుగా క్షేత్రానికి వెళ్తారు. సుమారు 40 కిలో మీటర్ల దూరంలో జంగుబాయి గుహ ఉంటుంది. ఉమ్రి వరకు తారు రోడ్డు ఉన్నా మరో 20 కిలో మీటర్లు కచ్చా రోడ్డే దిక్కవుతున్నది. అందులో అయిదు కిలో మీటర్లు పూర్తిగా రాళ్ల రప్పలు, ముళ్లతో ఉంటుంది. భక్తులు ఎలాంటి పాదరక్షలు ధరించకుండా రావడం ఆచారం. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

❖ చలిలో వణుకుతూ..

జంగుబాయి క్షేత్రం వద్ద కేవలం రెండు సత్రాలే ఉండగా, సరిపోవడం లేదు. దీంతో వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివస్తున్న భక్తులు రెండు రోజుల పాటు ఆరుబయట చలిలో వణుకుతూ ఉంటున్నారు. అదనపు సత్రాలు ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను అధికారులు పట్టించుకోవడం లేదు. రెండేళ్ల క్రితం ఎంపీ నగేష్ ఆలయానికి వెళ్లేందుకు కొద్ది దూరం సీసీ రోడ్డు వేయించి, తొమ్మిది సోలార్ లైట్లను ఏర్పాటు చేయించారు. ఆ తర్వాత ఈ క్షేత్రంవైపు కన్నెత్తి చూసినవారు లేరు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, సమస్యలను తీర్చాలని ఆదివాసీలు కోరుతున్నారు.

ప్రత్యేక నిధులు కేటాయించాలి

- మరప బాజీరావు, జంగుబాయి ఆలయ కమిటీ చైర్మన్



జంగుబాయి ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఆలయ నిర్మాణం కోసం రూ.10 లక్షలు కేటాయించినా, ఇతర నిర్మాణాలు పెండింగ్‌లో ఉంటున్నాయి. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక నిధులు కేటాయిస్తే సత్రాల నిర్మాణంతో పాటు తాగునీటి సమస్యను తీర్చవచ్చు.

గూండాయిజంపై తిరుగుబావుటా..

కోల్‌బెల్ట్ ప్రాంతంలో భూస్వాముల దాష్టీకాలకు, గూండాయిజానికి వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటది.. 1979 జనవరి5న మందమర్రిలో కార్మికుల శాంతియుత నిరసనకు, గూండాల కవ్వింపుతోడై, పరిస్థితి అదుపుతప్పింది. కార్మికుల ఆధ్వర్యంలో భూస్వాముల ఆస్తుల విధ్వంసం సాగుతుండగా, రంగప్రవేశం చేసిన పోలీసులు కాల్పులకు దిగారు. ఈ ఘటనలో ఆరుగురు కార్మికులు నేలకూలగా, 18 మందితీవ్రంగా గాయపడ్డారు. ఇది జరిగి 39 ఏండ్లు గడుస్తుండగా, నేటికీ నాటి జ్ఞాపకాలను కార్మికులు నెమరేసుకుంటున్నారు. ప్రాణాలు కోల్పోయిన సహచర కార్మికులకు నివాళులర్పిస్తున్నారు.

◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల

- మందమర్రి కాల్పులకు 39 ఏండ్లు
- నాటి చేదు జ్ఞాపకాలను నెమరేసుకుంటున్న కార్మికులు
- అమరుల కోసం స్తూపం నిర్మించాలని డిమాండ్



మందమర్రిలో కాల్పులు జరిగిన నాగ్‌పూర్ - హైదరాబాద్ రహదారి ఇదే

● ఆ రోజు ఏం జరిగిందంటే..

మందమర్రిలోని కేకే 1 సీఎస్‌పీ వద్ద కాంటాలో పనిచేసే లోడింగ్, అన్‌లోడింగ్ కార్మికుల నుంచి కమీషన్ పేరిట కొందరు బలవంతంగా డబ్బులు వసూలుచేస్తున్నారని కొందరు కార్మికులు చెప్పడంతో 1979 జనవరి 5న ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు వీటీ అబ్రహం, ఉండేటి స్వామి, బండి బోజాలు, సాంబయ్య, ఎండీ సందాని, మల్లేశ్ , కనకయ్య, మరికొందరు యువజన సమాఖ్య నాయకులు ఘటనాస్థలికి వెళ్లారు. ఈ కమీషన్ దందాకు వ్యతిరేకంగా యువజన సమాఖ్య ఆధ్వర్యంలో అప్పటికే ఆందోళనలు జరగుతున్నాయి. కమీషన్ ఏజెంట్లు, కొందరు గూండాలు స్థానిక భూస్వామి వద్ద ఉంటూ ఆగడాలు సాగించేవారు. వీరంతా ముందస్తు ప్రణాళిక ప్రకారం, వీటీ అబ్రహం, తదితరులపై గొడ్డళ్లు, కత్తులతో దాడిచేశారు. ఈ దాడుల్లో వీటీ అబ్రహాంతో పాటు మరో యువజన నాయకుడు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని కార్మికులు ఆసుపత్రికి తరలించారు. ఈ వార్త విన్న కార్మికులు ఉదయం జనవరి 6న బొగ్గు బావులు బంద్ చేసి ఆందోళనకు దిగారు. భారీ ర్యాలీ తీసి, స్థానిక భూస్వామికి చెందిన సినిమాహాల్‌ను ధ్వంసం చేసి, తగుల బెట్టారు. భూస్వామి అనుచరుల ఇండ్లను, బ్రాందీ షాపులను, సారా దుకాణాలనూ ధ్వంసం చేస్తూ ముందుకు సాగారు. నాగ్‌పూర్ - హైదరాబాద్ రహదారిపైకి ర్యాలీ చేరగానే పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల నడుమ ఘర్షణ నెలకొన్నది. దీంతో అప్పటి మంచిర్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరాంరెడ్డి నేతృత్వంలో పోలీసులు కార్మికులపై కాల్పులు జరిపారు. ఆరుగురు కార్మికులు మృతిచెందగా 18 మందికి తీవ్ర గాయాలయ్యాయి. కాటం చంద్రయ్య, శీలంశెట్టి నారాయణ, ఎస్ చంద్రయ్య, దుర్గయ్య, మరో ఇద్దరు అక్కడిక్కడే మరణించారు.

● కాల్పుల అనంతరం కేసుల చుట్టూ..

కాల్పుల్లో ఆరుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయినా, పద్దెనిమిది మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డా పోలీసులు విడిచిపెట్టలేదు. వ ందలాది మంది కార్మికులు, కార్మిక నేతలపై కేసులు నమోదు చేశారు. వారంతా ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చింది. కేసులు నమోదైనవారిలో సీపీఐ నేత గుండా మల్లేష్, మావోయిస్టు నేత గజ్జెల గంగారాం, సీపీఐ యువజన నాయకులు అయ్యవారి కిష్టయ్య, ఉండేటి స్వామి, సందాని, శ్యామ్‌రావు, ఎస్ రాజయ్య, నామిని శంకరయ్య, చుక్కల రాజం, అహ్మద్ అలీ, యాదగిరి, దొంతుల రాజం, చిప్ప నర్సయ్య తదితరులున్నారు.

● మానని గాయం..

ఈ ఘటన జరిగి, 39 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ మానని గాయమై కార్మికులను సలుపుతూనే ఉన్నది. తమ సహచరులను కోల్పోయిన కార్మికులు ఏటా నివాళులర్పిస్తున్నారు. కోల్‌బెల్ట్ ప్రాంతంలో మరీ ముఖ్యంగా మందమర్రి లాంటి పట్టణాల్లో గూండాయిజం నశించేందుకు ఈ ఘటన దోహదం చేసిందని చెప్పవచ్చు.

సంఘటన అనంతరం కార్మికుల జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన స్తూపాన్ని కూల్చివేశారు. దీనిని తిరిగి నిర్మిస్తామని టీఆర్ఎస్ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ నల్లాల ఓదెలు హామీ ఇచ్చినా ఆచరణకు నోచుకోవడం లేదు.